ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
MHR TV
మెదక్ సంపుటి: 19 సంచిక : 78 గురువారం 20, నవంబర్ 2025 పేజీలు: 08 వెల: రూ.1
Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com



# పుట్టపర్తి పవిత్ర భూమి

## అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు

రూ.100 స్మారక నాణెం, తపాలా బిళ్లను విడుదల చేసిన ప్రధాని
సాయి బోధించిన ప్రేమ, సేవా మార్గం ప్రపంచానికి ఆదర్శమని వ్యాఖ్య
ఆయన భౌతికంగా లేకున్నా మనతోనే ఉన్నారు
ఆయన అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచాయి
పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని మోదీ

**ప్రజాస్వరం, హైదరాబాద్ :**

సత్యసాయి జయంత్యుత్సవాల్లో పాల్గొనడం తన అదృష్టమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. విశ్వప్రేమకు ప్రతి రూపంగా సత్యసాయి జీవించారు. భౌతికంగా బాబా లేకున్నా... ఆయన ప్రేమ మనతోనే ఉంది. సత్యసాయి బోధనల ప్రభావం దేశమంతా కనిపిస్తోంది. కోట్ల మంది ఆయన భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ప్రేమ సూత్రాలు ఎందరినో ఆలోచింపజేశాయన్నారు. బాబా బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు'.. ఇదే ఆయన నినాదం. చాలా మంది జీవితాలను సత్యసాయి సమూలంగా మార్చేశారు. లక్షల మందిని సేవామార్గంలో నడిపించారు. ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. పుట్టపర్తి పవిత్ర భూమిలో ఏదో మహత్తు ఉంది. సత్యసాయి సంస్థలన్నీ ఇలాగే ప్రేమను పంచుతూ వర్ధిల్లాలని మోదీ అన్నారు. అంతకు ముందు సత్యసాయి జీవితం, బోధనలు, సేవల స్మారకార్థంగా రూపొందించిన రూ.100 నాణెం, 4 తపాలా బిళ్లలను ప్రధాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్, నటి ఐశ్వర్యారాయ్ తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తికి ..మిగతా 2లో



# మహిళల ఆత్మగౌరవానికి కోటి చీరలు

గ్రామాల్లో డిసెంబర్ 9కి పంపిణీ పూర్తి
పట్టణాల్లో మార్చి 1–8 వరకు
మహిళల వివరాలతో భవిష్యత్ పథకాలకు బేస్ డేటా
పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల యాజమాన్యంలో మహిళలకు ప్రాధాన్యం
ఆడబిడ్డలకు ఆర్థిక ఉన్నతి ప్రధాన లక్ష్యం
మహిళా నేతలు, అధికారులు ఇందిరమ్మ చీర ధరించాలి
సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

## ఆడపడుచులకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం

**ప్రజాస్వరం, హైదరాబాద్ :**

తెలంగాణలో మహిళా సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటున్న రేవంత్ ప్రభుత్వం మరో కీలక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో జరిగిన కార్యక్రమంలో 'ఇందిరమ్మ చీరల పంపిణీ'ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఇందిరాగాంధీ పాలనలో అమలైన ప్రజా ప్రయోజక పథకాలకు స్ఫూర్తిగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ప్రభుత్వం తెలిపింది.

**ఇందిరాగాంధీ విగ్రహానికి సీఎం నివాళి**

కార్యక్రమం నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పమాల అర్పించడం ద్వారా ప్రారంభమైంది. అనంతరం ఆయన ప్రజల్లోకి వెళ్లి స్వయంగా పలువురు మహిళలకు ఇందిరమ్మ చీరను ..మిగతా 2లో

## ఓటర్ జాబితా సవరణపై ఈసీ ఆదేశాలు

ఓటరు జాబితా సవరణకు షెడ్యూలును ప్రకటించిన ఎన్నికల సంఘం
ఈ నెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితా సవరణ
జిల్లా పంచాయతీ అధికారులకు ఎన్నికల కమిషనర్ ఆదేశాలు


3

కాంగ్రెస్‌కు ఓటేస్తే పంచాయతీలకు

## నయా పైసా రాదు..

హిందుత్వమే నా శ్వాస...
రామరాజ్యం తెస్తాం...
హుజూరాబాద్‌లో బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు


3

## సింగరేణి ముట్టడి ఉద్రిక్తం

జాగృతి నేతలు, పోలీసుల మధ్య తోపులాట
బైఠాయించిన కవిత
కవిత అరెస్టు, నాంపల్లి పీఎస్ కు తరలింపు
మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలి
సింగరేణిలో ఇండిపెండెంట్ ఉద్యోగాలు పునరుద్ధరించాలి
జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత డిమాండ్


3

## నేనొక్కడినే.. ఏం చేసుకుంటారో చేసుకోండి..

10 దేశాలకు పైరసీ, బెట్టింగ్ నెట్‌వర్క్‌ను విస్తరించిన వైనం
కేసు దర్యాప్తు ప్రారంభించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్
ఆదాయంలో 80 శాతం బెట్టింగ్ యాప్‌ల ద్వారానేనని గుర్తింపు
ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి



2

## హిడ్మాను చంపి.. ఎన్‌కౌంటర్ అంటారా

మావోయిస్టులపై దాడులను వెంటనే ఆపాలి
సిపిఐ నేత కూనంనేని డిమాండ్


3

మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ..

# కేంద్రం గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్‌కు కేంద్ర మంత్రి శుభవార్త
హైదరాబాద్ మెట్రో విస్తరణకు కేంద్రం, రాష్ట్రం 50:50 వాటా
నగరంలో అదనంగా 160 కి.మీ. మెట్రో లైన్ల నిర్మాణంపై ప్రతిపాదనలు
విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పరిశీలిస్తున్నామన్న కేంద్రం
మూసీ నది అభివృద్ధికి అమృత్ పథకం కింద నిధులు
అమరావతి అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ

**ప్రజాస్వరం, హైదరాబాద్ :**

భాగ్యనగర మెట్రో రైల్ విస్తరణ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం ఖర్చును భరించుకోవాలని యోచిస్తున్నట్టు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. హైదరాబాద్‌లో అదనంగా 160 కిలోమీటర్ల మేర మెట్రో లైన్లను నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు అందినట్లు ఆయన వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన దక్షిణాది రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రులు, ..మిగతా 2లో



# జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు



జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కండి
కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా
దొంగ ఓట్లు, అక్రమాలతోనే కాంగ్రెస్ గెలుపు
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
జూబ్లీహిల్స్ లో నైతిక విజయం బీఆర్ఎస్‌దే

**ప్రజాస్వరం, హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎలా గెలిచిందో రేవంత్‌రెడ్డి అంతరాత్మకు తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. కర్నాటక నుంచి మనుషులను తీసుకువచ్చి దొంగ ఓట్లు వేయించారన్నారు. షేక్‌పేట, ఎర్రగడ్డలో రిగ్గింగ్‌కు పాల్పడ్డారన్నారు. రాయించి, వేయించుకున్న ఓట్లతో జూబ్లీహిల్స్‌లో గెలిచారన్నారు. తెలంగాణ భవన్‌లో ..మిగతా 2లో

ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక
20.11.2025
గురువారం | హైదరాబాద్
www.prajaswaramdaily.com




# పుట్టపర్తి పవిత్ర భూమి..

మొదటిపేజీ తరువాయి

రావడం ఎంతో సంతోషంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సత్యసాయి జయంతి వేడుకల్లో పాల్గొనడం తన అదృష్టమని పేర్కొన్నారు. సత్యసాయి బాబా బోధనలు ఎంతోమందికి మార్గం చూపాయని కొనియాడారు.ప్రేమ, శాంతితో కూడిన వసుదైక కుటుంబ భావన సత్యసాయిదని తెలిపారు. విశ్వశాంతి, విశ్వసేవను బాబా మనకు చాటి చెప్పారని అన్నారు. మానవ జీవితంలో సేవ చాలా ముఖ్యమని సత్యసాయి చెప్పారని గుర్తుచేశారు. అందరినీ ప్రేమించాలి.. అందరికీ సేవ చేయాలి.. ఇదే బాబా నినాదమని వివరించారు. గుజరాత్ భూకంపం వచ్చినప్పుడు బాబా సేవాదళ్ సేవలందించిందని గుర్తుచేశారు. పేదలకు ఎప్పుడు ఆపద వచ్చినా.. బాబా సేవాదళ్ ఆదుకుంటుందని ప్రశంసించారు. తాగునీరు, వైద్యం, విద్య వంటి రంగాల్లో విశిష్ట సేవలందించారని పేర్కొన్నారు.



# మహిళల ఆత్మగౌరవానికి కోటి చీరలు

మొదటిపేజీ తరువాయి

అందజేశారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున మహిళలు పాల్గొనడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, సీతక్క వంటి అనేక మంది నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరితంగా సాగింది.

**డిసెంబర్ 9 లోపు పంపిణీ**

సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ మహిళకు ప్రభుత్వం అందజేస్తున్న గౌరవ సూచికమే ఈ చీరల పంపిణీ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం కోటి మహిళలకు చీరలు పంపిణీ చేయనున్నామని ప్రకటించారు. మొత్తం 65 లక్షల మహిళలు బుధవారం నుంచి డిసెంబర్ 9 వరకు గ్రామాలలో పంపిణీ పూర్తి చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. సీఎం మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని బాధ్యతలో పెట్టనున్నట్లు చెప్పారు. పంపిణీ ప్రక్రియ పారదర్శకంగా, సక్రమంగా, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**భవిష్యత్ పథకాలకూ అనుసంధానం**

చీరలు పంపిణీ చేసే సమయంలో మహిళల వివరాలు సేకరించేలా అధికారులు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఈ వివరాలు భవిష్యత్‌లో చేపట్టబోయే అన్ని మహిళా సంక్షేమ పథకాలకూ బేస్ డేటాగా ఉపయోగించనున్నట్లు తెలిపారు. చీర ఇస్తూ వారి వివరాలు కూడా తీసుకోండి. ఇది రాబోయే సంక్షేమ పథకాల అర్హతను నిర్ణయించడానికి కీలకం అవుతుంది అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

**మహిళల ఆర్థిక శక్తిపై దృష్టి**

సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగంలో మహిళల ఆర్థికాభివృద్ధిపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ముఖ్యాంశంగా నిలిచాయి. మహిళలకు పెట్రోల్ బంకుల యాజమాన్య హక్కులు ఇస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇప్పటికే అనేక పెట్రోల్ బంకులను మహిళలకు కేటాయించి వారిని ఆదాయ వనరులతో అనుసంధానిస్తున్నట్లు వివరించారు. ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానులుగా చేశామన్నారు. ఆర్టీసీకి చెందిన 1,000 బస్సులకు మహిళలను యజమానులుగా నియమించడం** తమ ప్రభుత్వ తీసుకున్న ధైర్యవంతమైన నిర్ణయాల్లో ఒకటని అన్నారు.

**మహిళల ఆత్మగౌరవం**

మహిళలు ఆర్థికంగా బలపడే కార్యక్రమాలు మాత్రమే కాదు, ఆత్మగౌరవాన్ని పెంపొందించే కార్యక్రమాలను కూడా చేపట్టామని చెప్పారు. కోటి ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడం మా లక్ష్యం'' సీఎం రేవంత్ తన ప్రసంగంలో సుదీర్ఘ దృష్టికోణాన్ని వివరించారు. “ఆడబిడ్డ పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం. రాజకీయాల్లో మహిళలకు ప్రాధాన్యత పెంచుతున్నాం. తెలంగాణలోని కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడం మా ప్రభుత్వం పెట్టుకున్న పెద్ద లక్ష్యం'' అని తెలిపారు. మహిళా సాధికారతను ప్రభుత్వ విధానాల కేంద్రాంశంగా కొనసాగిస్తామని, విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి—మూడింట్లోనూ మహిళలే ముందుండేలా వాతావరణం సృష్టిస్తామని హామీ ఇచ్చారు.



**మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు ఇందిరమ్మ చీరలు ధరించాలి**

ఈ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌లుగా మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా అధికారులు ముందుకు రావాలని సీఎం కోరారు. “మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు అందరూ ఇందిరమ్మ చీర కట్టుకోవాలి. మీరే ఈ కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్లు కావాలి. అందరి ముందూ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలి'' అని పిలుపునిచ్చారు.

**ఇందిరమ్మ స్ఫూర్తి**

సీఎం ప్రసంగంలో అనేకసార్లు ఇందిరాగాంధీ పేరు వినిపించింది. ఈ పథకం కేవలం సంక్షేమ కార్యక్రమమే కాకుండా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చరిత్రను ప్రజలకు గుర్తుచేసే ప్రయత్నం కూడా అనే రాజకీయ వర్గాల అభిప్రాయం. ఇందిరాగాంధీ సంప్రదించిన మహిళా సంక్షేమ భావజాలాన్ని కొత్త తెలంగాణలో మళ్లీ నిలబెట్టాలని రేవంత్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లుగా కనిపిస్తోంది.

కార్యక్రమంలో వేల సంఖ్యలో మహిళలు పాల్గొన్న నేపథ్యంలో భద్రతా, వాహన రవాణా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశారు. డిప్యూటీ సీఎం, అనేక మంది మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనడంతో కార్యక్రమం రాజకీయపరంగానూ పెద్ద ఊపును సంతరించుకుంది.

**రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహం**

కార్యక్రమం ప్రారంభం కాగానే తెలంగాణలోని అన్ని జిల్లాలలోని అధికారులతో ప్రభుత్వం సమావేశాలు నిర్వహించింది. జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటుచేసి చీరల రవాణా, పంపిణీ, లబ్ధిదారుల నమోదు వంటి పనులను వేగవంతం చేశారు. కొన్ని చోట్ల మహిళలు ముందుగానే భారీగా నమోదై కార్యక్రమంపై ఆసక్తి చూపుతున్నారు.

# నేనొక్కడినే.. ఏం చేసుకుంటారో చేసుకోండి..

- **10 దేశాలకు పైరసీ, బెట్టింగ్ నెట్‌వర్క్‌ను విస్తరించిన వైనం**
- **కేసు దర్యాప్తు ప్రారంభించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్**
- **ఆదాయంలో 80 శాతం బెట్టింగ్ యాప్‌ల ద్వారానేనని గుర్తింపు**
- **ఐదురోజుల కస్టడీకి కోర్టు అనుమతి**

ప్రజాస్వరం, హైదరాబాద్ :

ప్రముఖ పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడిగా భావిస్తున్న ఇమంది రవి అరెస్టుతో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం సినిమా పైరసీ మాత్రమే కాకుండా 10 దేశాల్లో నెట్‌వర్క్ ఏర్పాటు చేసి, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ ద్వారా వందల కోట్ల రూపాయల మేర అక్రమ దందా నడిపినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ కేసులో భారీగా ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు గుర్తించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా రంగంలోకి దిగింది. కేసు వివరాలను తమకు అందించాలని హైదరాబాద్ పోలీసులను కోరింది.గతంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసిన రవి, తన జీతం సరిపోకపోవడంతో పాటు, భార్య, అత్తమామలు చులకనగా మాట్లాడటంతో సులభంగా డబ్బు సంపాదించాలని పైరసీ మార్గాన్ని ఎంచుకున్నట్లు విచారణలో అంగీకరించాడు. "నేను ఒంటరిని, నన్ను పట్టించుకునే వారు లేరు, ఏం చేసుకుంటారో చేసుకోండి" అంటూ పోలీసులకే నిర్లక్ష్యంగా సమాధానమిచ్చినట్టు తెలిసింది. ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చిన అతడిని, కూకట్‌పల్లిలోని నివాసంలో ఉండగా పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పోలీసుల దర్యాప్తు ప్రకారం రవి తన ఆదాయంలో కేవలం 20 శాతం మాత్రమే పైరసీ ద్వారా, మిగిలిన 80 శాతం ఆదాయాన్ని బెట్టింగ్ యాప్‌లకు యూజర్లను మళ్లించడం ద్వారా సంపాదించాడు. ఈ డబ్బును క్రిప్టో కరెన్సీ, హవాలా మార్గాల్లో విదేశీ ఖాతాలకు తరలించినట్లు గుర్తించారు. ఇప్పటికే అతడి బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ. 3.5 కోట్లను స్తంభింపజేశారు. రవి నెట్‌వర్క్‌లో పలువురు విదేశీయులు కూడా ఉన్నారని, వారిపైనా కేసులు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న రవి, ఎవరితోనూ మాట్లాడకుండా ముభావంగా ఉంటున్నాడు. తనను కలిసేందుకు వచ్చిన న్యాయవాదులతో మాట్లాడేందుకు కూడా నిరాకరించాడు. విదేశీ పౌరసత్వం ఉన్న రవి దేశం విడిచి పారిపోయే ప్రమాదం ఉండటంతోనే అరెస్ట్ చేశామని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

IBOMMA



# టైమ్ కూడా ఇవ్వం, జైలుకు పంపిస్తాం

- **బీజేపీ సోషల్ మీడియా, లీగల్ సెల్ సమావేశం**
- **చిల్లర రాజకీయాలకు భయపడేది లేదు..**
- **ఇష్టారీతిన కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తామన్న రామచందర్ రావు**
- **బీజేపీపై ఎవరు పోస్టులు పెట్టినా కౌంటర్ ఇవ్వాలని సూచన**
- **బీజేపీపై తప్పుడు పోస్టులు పెడితే కేసులు పెడతామని హెచ్చరిక**
- **పార్టీ కార్యకర్తలకు అధ్యక్షుడు రామచందర్ రావు వార్నింగ్**

ప్రజాస్వరం, హైదరాబాద్ :



పార్టీ కార్యకర్తలకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు వార్నింగ్ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు ఎవరైనా సరే ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం అని హెచ్చరించారు. టైమ్ కూడా ఇవ్వం అని, అవసరం అయితే జైలుకు పంపిస్తాం అని కార్యకర్తలతో అన్నారు. కొందరు తాము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిత్వంను అస్సలు చంపుకోవద్దని సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి రామచందర్ రావు విజ్ఞప్తి చేశారు. బీజేపీ సోషల్ మీడియా, లీగల్ సెల్ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడారు. 'పార్టీ కార్యకర్తలు ఎవరైనా ఇష్టమొచ్చినట్లు కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తాం, టైమ్ కూడా ఇవ్వం. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు ఫేక్ అకౌంట్స్ ద్వారా బీజేపీపై పోస్టులు పెడుతున్నాయి. పార్టీ నేతలు ఒక మంత్రి దగ్గరకు వెళితే.. పిర్యాదు చేసేందుకు వెళ్లారని రాశారు. ఆ పేపర్ మీద రూ.5 కోట్ల పరువు నష్టం దావా వేశాం. మేము బీజేపీ అంటూనే.. బీజేపీ నేతల మీదనే పోస్టింగ్‌లు పెడుతున్నారు. కేసులు పెట్టీ జైలుకు పంపిస్తాం. ఇప్పటికే కేసులు పెట్టాం. పార్టీ మీద ఎవరు పోస్టులు చేసినా కౌంటర్ ఇవ్వండి. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదు. దమ్ముంటే ముందుకు వచ్చి మాట్లాడండి' అని రామచందర్ రావు అన్నారు. 'డబ్బులిస్తే ఏది పడితే అది రాస్తున్నారు, మాట్లాడుతున్నారు. ఎవరిని ఉపేక్షించేది లేదు. యూట్యూబ్‌లో మాట్లాడుతున్నారు. ఒకరు దుబాయ్, మరొకరు అమెరికాలో ఉండి తిడుతున్నారు. మీరు ఇండియాకు రండి మీ సంగతి చెబుతాం. పార్టీ కార్యకర్తలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ నేతలు ఎవరిని ప్రోత్సహించినా, వాటిని ఫార్వర్డ్ చేసినా సీరియస్ యాక్షన్ ఉంటుంది. నా మీద కూడా ఫేక్ వార్తలు వస్తాయి. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నేతలకు వార్నింగ్ ఇస్తున్నా, మా మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేయకండి. సోషల్ మీడియా, యూట్యూబ్ వారికి విజ్ఞప్తి చేస్తున్నాం.. మీ వ్యక్తిత్వంను చంపుకోవద్దు' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కోరారు.

# షేక్ హసీనా అప్పగింతకు భారత్ విముఖత...

- **షేక్ హసీనాకు మరణశిక్ష విధించిన ట్రైబ్యునల్**
- **రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసేలా సన్నాహాలు చేపట్టిన బంగ్లాదేశ్**
- **బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు**

ప్రజాస్వరం, న్యూఢిల్లీ :



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ ఇంటర్‌పోల్‌ను ఆశ్రయించాలని భావిస్తోంది. మానవత్వం మరిచి తీవ్ర నేరాలకు పాల్పడ్డారన్న కేసులో షేక్ హసీనాకు బంగ్లాదేశ్ అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ మరణశిక్ష విధించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఆమెను తమకు అప్పగించాలని యూనస్ ప్రభుత్వం కోరుతున్నప్పటికీ భారత్ విముఖత చూపిస్తోంది. ఈ మేరకు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ చర్యలు తీసుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. గత సంవత్సరం దేశం విడిచిన షేక్ హసీనా, మాజీ హోంమంత్రి అసదుజ్జమాన్ ఖాన్‌లపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఇంటర్‌పోల్‌ను అభ్యర్థించడానికి బంగ్లాదేశ్ ప్రాసిక్యూటర్ గాజీ తమీమ్ సన్నాహాలు చేస్తున్నారని బంగ్లాదేశ్ దినపత్రిక 'ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' నివేదించింది.

పరారీలో ఉన్న ఇద్దరు నిందితులపై రెడ్ నోటీసులు జారీ చేయాలని కోరుతూ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఇదివరకే ఇంటర్‌పోల్‌కు అరెస్టు వారెంటుతో పాటు దరఖాస్తు సమర్పించినట్లు బంగ్లాదేశ్ మీడియాలో వార్తలు వచ్చాయి. గత సంవత్సరం జరిగిన రిజర్వేషన్ల ఆందోళనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి వచ్చి ఢిల్లీలో గుర్తు తెలియని ప్రాంతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది.

# జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్లతో గెలుపు

మొదటిపేజీ తరువాయి



బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ఇన్‌చార్జీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, మాగంటి సునీత హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, కార్యకర్తల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించి చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు బీఆర్‌ఎస్ అండగా నిలిచిందన్నారు. సునీతాగోపీనాథ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యుల్లా పని చేశారన్నారు. వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కాలికి బలపం కట్టుకొని తిరుగుతామన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డాయని ఆరోపించారు.విషాదంలో ఉన్న హరీశ్‌రావు అంకితభావంతో పని చేశారని, స్థానిక ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో గెలుపు కోసం అందరి కృషి చేద్దామన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉన్నా పూర్తి అండగా ఉంటామన్నారు. ఎవరికి సమస్య వచ్చినా తెలంగాణ భవన్‌కు రావొచ్చునన్నారు. డిసెంబర్‌లోగా సర్పంచ్, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశం ఉందని, స్థానిక ఎన్నికలు పూర్తి కాగానే బీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదు చేపడుతామన్నారు. బూత్‌లవారీగా పటిష్టంగా పార్టీ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. జూబ్లీహిల్స్‌లో 407 బూతుల్లో ఒక్కో బూత్‌కు 10 మంది చొప్పున పార్టీని పటిష్టం చేసుకోవాలన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలని.. ప్రజా సమస్యలపై పోరాటం ఇప్పటి నుంచే మొదలుపెట్టాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేయాలన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉంటుందన్నారు. జూబ్లీహిల్స్‌లో సాంకేతికంగా మాత్రమే కాంగ్రెస్ గెలుపని.. జూబ్లీహిల్స్‌లో నైతిక గెలుపు సునీత, బీఆర్‌ఎస్ పార్టీదేనన్నారు. బీఆర్‌ఎస్ నేతలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 18వేల ఓట్లు మాత్రమే వచ్చాయని.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 75వేల ఓట్లు సంపాదించామని తెలిపారు. మైనారిటీల మద్దతు కోల్పోతున్నామని కాంగ్రెస్ గుర్తించిందని.. బీఆర్‌ఎస్‌కు భయపడి అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని, బీఆర్‌ఎస్‌ను చూసి కాంగ్రెస్ పార్టీ గడగడలాడిపోయిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ, మజ్లిస్ ఒక వైపు, బీఆర్‌ఎస్ పార్టీ ఒంటరి పోరాటం చేసిందన్న హరీశ్.. అధికార దుర్వినియోగంతో గెలిచిన విషయం రేవంత్‌రెడ్డికి తెలుసునన్నారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఓడిపోయినా తర్వాత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలిచిందన్నారు. త్వరలోనే మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తారని, తమను ఇబ్బంది పెట్టిన ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. కేటీఆర్, తలసాని సహా తామంతా కలిసి కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. జీహెచ్‌ఎంసీ, ఇతర ఎన్నికలకు సిద్ధంగా ఉందామని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

# మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ.. కేంద్రం గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి



అధికారుల ప్రాంతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణతో కలిసి ఖట్టర్ విలేకరులతో మాట్లాడారు. "మెట్రో విస్తరణ ప్రతిపాదనల సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాం. ఏ లైన్లకు ఆమోదం తెలపాలనే దానిపై మార్చి నాటికి కేంద్రం నిర్ణయం తీసుకుంటుంది" అని ఖట్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎల్ అండ్ టీ భాగస్వామ్యంతో ఉన్న హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసేందుకు ప్రాథమికంగా అంగీకారానికి వచ్చిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో మెట్రోను విస్తరించడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.

**విశాఖ, విజయవాడ మెట్రోలు, అమరావతి అభివృద్ధి**

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో కూడా మెట్రో ప్రాజెక్టులకు డిమాండ్ ఉందని మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. ఆ ప్రతిపాదనలను కూడా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. అమరావతిని ప్రధాన నగరంగా అభివృద్ధి చేసే ఆలోచన కూడా కేంద్రానికి ఉందని, ప్రస్తుత ప్రణాళికల ఆధారంగా అవసరమైన నిధులు అందిస్తామని హామీ ఇచ్చారు.

**మూసీ ప్రక్షాళనకు కేంద్రం చేయూత**

మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలపైనా ఖట్టర్ మాట్లాడారు. "మొదటి దశలో 9 కిలోమీటర్ల మేర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేస్తాం. నీటి నాణ్యతను పర్యవేక్షించేందుకు ప్రతి 5 కిలోమీటర్లకు ఒక మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్‌టీపీ) ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. మూసీ ప్రక్షాళనకు అమృత్ పథకం, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) ద్వారా నిధులు సమకూరుస్తాం" అని వివరించారు. ఇదే సమయంలో, పట్టణాభివృద్ధికి కేటాయించిన నిధులను రాష్ట్రాలు సక్రమంగా ఎందుకు వినియోగించుకోవడం లేదని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మూసీ నది నీటి నాణ్యతను పరీక్షించేందుకు ఒక టెస్టింగ్ ల్యాబొరేటరీకి ఆమోదం లభించిందని, హైదరాబాద్ మెట్రోకు 50:50 వాటా పద్ధతిపై చర్చలు జరిగాయని ధ్రువీకరించారు.

## ఓటర్ జాబితా సవరణపై
# ఈసీ ఆదేశాలు

- **ఓటరు జాబితా సవరణకు షెడ్యూలును ప్రకటించిన ఎన్నికల సంఘం**
- **ఈ నెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితా సవరణ**
- **జిల్లా పంచాయతీ అధికారులకు ఎన్నికల కమిషనర్ ఆదేశాలు**

**ప్రజాస్వరం, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా పంచాయతీల్లో ఓటరు జాబితా సవరణకు షెడ్యూల్‌ను ప్రకటించింది. రేపటి నుంచి ఈ నెల 23 వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది. ఈ నెల 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ, 21న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల పరిష్కారం, 23న తుది ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని ఎన్నికల సంఘం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో డిసెంబరు రెండో వారంలో పంచాయతీ ఎన్నికలకు షెడ్యూలు వెలువడే అవకాశం ఉంది. అదే నెలాఖరులోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేసే అవకాశం ఉంది. సోమవారం మంత్రి మండలిలో స్థానిక సంస్థల ఎన్నికలపై విస్తృతంగా చర్చ జరిగింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాల అనంతరం ఎన్నికలు నిర్వహించాలని మంత్రిమండలి నిర్ణయించిన నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ, ఎన్నికల సంఘం ఈ మేరకు దృష్టిసారించాయి.



# సింగరేణి ముట్టడి ఉద్రిక్తం

- **జాగృతి నేతలు, పోలీసుల మధ్య తోపులాట**
- **బైఠాయించిన కవిత**
- **కవిత అరెస్టు, నాంపల్లి పీఎస్ కు తరలింపు**
- **మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలి**
- **సింగరేణిలో ఇండిపెండెంట్ ఉద్యోగాలు పునరుద్ధరించాలి**
- **జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత డిమాండ్**

**ప్రజాస్వరం, హైదరాబాద్ :**

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన సింగరేణి భవన్ ముట్టడి ఉద్రిక్తతకు దారి తీసింది. ఒక్కసారిగా జాగృతి నేతలు కార్యకర్తలు తరలిరావడంతో అలర్టు అయిన సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే తరలి వచ్చారు. దీంతో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సింగరేణి భవన్ ముందు బుధవారం బైఠాయించారు. సింగరేణి ఇండిపెండెంట్ ఉద్యోగాలు వెంటనే పునరుద్ధరించాలని ప్లకార్డులు ప్రదర్శించారు. వెళ్లిపోవాలని పోలీసులు చెప్పినప్పటికీ అక్కడే కూర్చోవడంతో కొద్ది సేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకున్నాయి. పోలీసులకు, జాగృతి నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. కవితను సైతం పోలీసులు అరెస్టు చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ సింగరేణి అంశంలో సీఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ సంస్థ కార్మికులపై మాట్లాడడం లేదని విమర్శించారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం వేలం పాటతో సంబంధం లేకుండా బొగ్గు బ్లాకులు కేటాయించాలని, ఏడాదికి 5 నూతన భూగర్భ గనులు తెరిచి, పరుగు పందెంతో నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్టుల్లో గనుల్లో ప్రైవేట్ వారితో కాకుండా కంపెనీ కార్మికులతో నడిపించాలని, అందులో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను, జెన్ కో, ట్రాన్స్ కో మారిదిరిగా రెగ్యూలర్ చేయాలని కోరారు. కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి కార్మికులకు అలవెన్సులపై ఇన్ కాంటాక్స్ ను యాజమాన్యం తిరిగి కార్మికులకు చెల్లించాలన్నారు. పాత వీఆర్ఎస్ స్కీంను పునరుద్ధరించాలని, రెండేళ్ల సర్వీస్ ఉన్న కార్మికులకుందరిని అన్ ఫిట్ చేసి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. సింగరేణియే హౌజింగ్ బోర్డు సొసైటీ ఏర్పాటు చేసి స్వంత ఇంటి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సింగరేనిలో భూ నిర్వాసితులకు, కాంట్రాక్టు కార్మికులకు వెంటనే శాశ్వత ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. అదే విధంగా సంస్థలో అవినీతి నిర్మూలనకు, రాజకీయ జోక్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు.



# హిడ్మాను చంపి.. ఎన్‌కౌంటర్ అంటారా

- **మావోయిస్టులపై దాడులను వెంటనే ఆపాలి**
- **సిపిఐ నేత కూనంనేని డిమాండ్**

**ప్రజాస్వరం, హైదరాబాద్ :**



మావోయిస్టు అగ్ర నేత హిడ్మాను చంపి.. దాన్ని ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరిస్తున్నారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ.. మావోయిస్టుల ఎన్‌కౌంటర్ల అంశంపై చర్చించేందుకు గురువారం నాడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిడ్మా కోరితే ఆశ్రయం ఇచ్చే వాళ్లమని అన్నారు. అతన్ని తానే డీజీపీకి సరెండర్ చేయించేవాడిని అని పేర్కొన్నారు. హిడ్మాను చంపి ఎన్‌కౌంటర్ అని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి సమస్యలు తెలుసుకోవాలని కూనంనేని సూచించారు. ఇలా చంపడం సరికాదని.. అరెస్టు చేసి చట్టం ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే విచారణకు ఆదేశించాలని అన్నారు. దేవ్‌జీ కూడా పోలీసుల చెరలో ఉన్నట్లు తెలుస్తోందని.. అసలు పోలీసుల చెరలో ఎంతమంది ఉన్నారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 2026 మార్చి నాటికి మావోయిజం లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇదేమైనా యుద్ధమా అని ఆయన ప్రశ్నించారు. దండకారణ్యంలో విలువైన ఖనిజ సంపద కోసమే ప్రభుత్వం మావోయిస్టులను హతమారుస్తుందని ఆరోపించారు. ఏకపక్ష కాల్పులను కూడా బండి సంజయ్ ఎన్‌కౌంటర్‌గా చెప్పడం దారుణమని మండిపడ్డారు. హింసను వీడి, శాంతియుత పరిష్కారాల దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని సూచించారు.

## ఇందిరాగాంధీ ఆశయ సాధనకు
# ప్రతి ఒక్కరం పాటుపడాలి

- **ఘనంగా మాజీ ప్రధాని ఇందిర గాంధీ జయంతి వేడుకలు.**
- **ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన చిన్నారెడ్డి.**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 19(ప్రజాస్వరం):**

భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం పాటుపడాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. ఆమె జయంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా పార్కులో గల ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ 19 నవంబర్ 1917న జన్మించారని చెప్పారు. నాడు ఆమె ప్రవేశపెట్టిన సంస్కరణలు ఇప్పుడు భారతదేశ అభ్యున్నతికి ఎంతో దోహదం చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ యాదయ్య,డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్,ప్రభుత్వ న్యాయవాది కిరణ్ కుమార్,ఖమర్ మియా, జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్,వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు,మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు సమద్,అక్తర్,బాబా, పెంటన్న యాదవ్,సహదేవ్ యాదవ్,కోళ్ల వెంకటేష్,హనీష్, గడ్డం వినోద్ యాదవ్,జానంపేట నాగరాజు ,సురేష్ గౌడ్, పెద్దకోటయ్య,పెండెం మన్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్పస్వాములకు కేరళలో అవమానం..

**ప్రజాస్వరం, హైదరాబాద్ :**

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అయ్యప్ప స్వాములకు సంబంధించి ఒక విజ్ఞప్తి చేశారు. అయ్యప్ప మాల వేసుకుని వెళ్లిన తెలుగువారికి ప్రతి సంవత్సరం ఏదో రకంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటి విషయంలో చొరవ తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజాసింగ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఒక వీడియోను విడుదల చేశారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లిన వారికి కేరళలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాకు చెందిన అయ్యప్ప స్వాములు సమూహంగా వెళ్లగా, వారికి దారి తెలియక పోలీసులను అడ్రస్ అడిగితే అసభ్యకరంగా సమాధానం చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ పోలీసులు, ప్రభుత్వం నుంచి మన స్వాముల ప్రతి సంవత్సరం ఈ తరహా అవమానాలను ఎదుర్కొంటున్నారని అన్నారు.అందుకే, తెలుగు స్వాములకు ఇబ్బందులు తలెత్తకుండా తెలుగు రాష్ట్రాల ప్రతినిధి ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ నుంచి తిరుపతికి వెళితే ఇక్కడికి చెందిన కోఆర్డినేటర్ ఉంటారని, ఈ తరహా సదుపాయం కేరళలోనూ ఏర్పాటు చేయాలని చంద్రబాబు, రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. గోదావరి జిల్లా భక్తుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేరళ పోలీసులపై చర్యలు తీసుకునేలా చంద్రబాబు అక్కడి వారితో మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, పోలీసులతో మాట్లాడాలని రాజాసింగ్ అన్నారు.





## ప్రజా సేవకు ప్రాణాలర్పించిన
# వీర వనిత ఇందిరా గాంధీ

- **ఎమ్మెల్యే మేఘారెడ్డి.**
- **వనపర్తిలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 19(ప్రజాస్వరం):**

ప్రజా సేవ కోసం ప్రాణాలర్పించిన వీర వనిత ఇందిరా గాంధీ అని ఎమ్మెల్యే మేఘారెడ్డి కొనియాడారు. బుధవారం ఆమె జయంతిని పురస్కరించుకొని ఇందిరాపార్కులో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ ధీరశాలి అయిన ఇందిరాగాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని సూచించారు. దేశంలో హరిత విప్లవం తీసుకొచ్చి పంటల దిగుబడి పెంచి అన్నదాతల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి ఇందిరాగాంధీ అని అన్నారు. బ్యాంకులను జాతీయ కరణ చేసి నిరుపేదలకు బ్యాంకు సేవలను అందుబాటులోకి తెచ్చారన్నారు. గరీబి హటావో అని నినదించి సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు సాగు భూమిని అందించి నిరుపేదల అభ్యున్నతికి పాటు పడ్డారని చెప్పారు.కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,పార్టీ పట్టణ అధ్యక్షులు చందర్,బ్రహ్మం చారి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు ఓటేస్తే పంచాయతీలకు నయా పైసా రాదు..

- **హిందుత్వమే నా శ్వాస... రామరాజ్యం తెస్తాం...**
- **హుజూరాబాద్‌లో బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**

**ప్రజాస్వరం, హుజూరాబాద్ :**

హిందుత్వమే నా శ్వాస... రామరాజ్యం తెస్తామని హుజూరాబాద్‌లో కేంద్ర హోమ్ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హుజూరాబాద్ లో కరీంనగర్ స్థాయిస్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బండి సంజయ్ మాట్లాడుతూ "హిందుత్వమే నా శ్వాస, నా నోటి నుండి హిందుత్వం ఆగిపోతే ఆ రోజే నా శ్వాస ఆగిపోయినట్లు" అని స్పష్టం చేశారు. హిందుత్వంతోనే తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చి, రాష్ట్రంలో రామరాజ్యాన్ని స్థాపిస్తామని ప్రకటించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 4 నుండి 48 సీట్లు గెలవడానికి, తాను కరీంనగర్ ఎంపీగా విజయం సాధించడానికి హిందుత్వమే కారణమని గర్వంగా చెప్పారు. ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా మోదీ ప్రభుత్వం అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నప్పటికీ, ఎన్నికలొస్తే మసీదుల్లో ముస్లింలంతా ఏకమై బీజేపీకి వ్యతిరేకంగా ఓటేస్తున్నారన్నారు. వారు ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు. 12 శాతం ముస్లింలు ఒక్కటై ఓటు బ్యాంకుగా మారితే తప్పు లేనిది, 80 శాతం హిందువులు ఏకమై ఓటు బ్యాంకుగా మారితే తప్పేంటని ఆయన సూటిగా ప్రశ్నించారు. "నేను బరాబర్ మతతత్వ వాదినే" అని ధైర్యంగా ప్రకటిస్తూ, ఇదే హిందుత్వ వాదంతో గడపగడపకూ తిరుగుతానని తెలిపారు. ముస్లిం మహిళలకు మేలు చేసే ట్రిపుల్ తలాక్ రద్దును కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు వ్యతిరేకించాయని గుర్తు చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు ఎక్కుపెడుతూ, కేవలం కేంద్ర నిధుల కోసమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని చూస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏ పంచాయతీకి కూడా నయాపైసా ఇవ్వలేదని, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేస్తే పంచాయతీలకు నిధులు రావని అన్నారు. పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే అని, అందుకే బీజేపీని గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హుజూరాబాద్ సహా పలు ఆసుపత్రులకు రూ.5 కోట్ల సీఎస్సార్ నిధులు, హుజూరాబాద్ స్టేడియం కోసం రూ.10 కోట్లు, గన్నేరువరం బ్రిడ్జి కోసం రూ.70 కోట్లు కేంద్ర నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. బీజేపీని గెలిపిస్తే పంచాయతీలకు నిధులు తెచ్చే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ ఫెస్టివల్' నిర్వహించడాన్ని ఆయన ఎద్దేవా చేశారు. ఇది 'తెలంగాణ డౌన్ ఫాల్ ఫెస్టివల్' అని విమర్శించారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఇతర డిక్లరేషన్లు (వరంగల్, యూత్, ఎస్సీ/ఎస్టీ, కామారెడ్డి) ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రెండేళ్ల కాంగ్రెస్ వైఫల్యాలు, పదేళ్ల బీఆర్ఎస్ వైఫల్యాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ఈనెల 26న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి 'సంతకాల సేకరణ' కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ పై రూపొందించిన 'బలిరా... భళి భళిరే' గీతాన్ని విడుదల చేయగా, బీజేపీ కార్యకర్తలు ఉత్సాహంగా చిందులేశారు. కాగా హిందుత్వంపై బండి చేసిన వాఖ్యలు ఈటల రాజేందర్ చేసిన వాఖ్యపై కౌంటర్ గా మాట్లాడినట్టు చర్చ సాగుతుంది.






# జిల్లా స్థాయి అండర్ 17 క్రికెట్ పోటీలు

- **ప్రారంభించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

**మెదక్, నవంబర్ 19 (ప్రజా స్వరం) :**

పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం మెదక్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి 17 సంవత్సరాల లోపు బాలుర కు క్రికెట్ పోటీలు ఉత్సాహ భరితంగా జరిగాయి. ప్రారంభోత్సవానికి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా హాజరై ఇరు జట్లకు టాస్ వేసి పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భం గా వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం లో సభా వేదికను ఏర్పాటు చేసి అత్యాధునిక విద్యుత్ దీపాలతో పాటు సౌండ్ సిస్టంను ఏర్పాటు చేయాలని అలాగే అన్ని క్రీడలను సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేసి క్రీడాకారులకు క్రీడా పరికరాలను అందజే యాలని విన్నవించగా వెంటనే స్పందించి త్వరలోనే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్. నాగరాజు ఉమ్మడి మెదక్ జిల్లాకు ఎంపికైన 17 సం వత్సరాల లోపు బాలురు ఇదే నెల చివరి వారంలో జడ్చర్ల, మహబూబ్నగర్ జిల్లా లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొం టారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పిఈటి ల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షు లు ఎస్. నాగరాజు, టోర్నమెంట్ కన్వీనర్ పీడీ మాధవరెడ్డి, పిడీలు శ్రీధర్ రెడ్డి, శ్యామ య్య, దేవేందర్ రెడ్డి, రమేష్, శ్రీకాంత్ గౌడ్, అఫ్రీన్ ఫాతిమా, దాసరి మధు, నరేష్, రవి, ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.

## రామాయంపేట పీఏసీఎస్ పాలకవర్గం
# పదవీకాలం పొడిగింపు

- **కోర్టు ఆదేశాల మేరకు జిల్లా సహకార శాఖ ఉత్తర్వులు జారీ**
- **బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, బాదే చంద్రం**





**రామాయంపేట, (ప్రజాస్వరం) :**

మెదక్ జిల్లా రామాయంపేట ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం (పీఏసీఎస్) పాలక వర్గం పదవీకాలాన్ని పొడిగిస్తూ జిల్లా సహకార శాఖ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా అధికారులు ఆర్డర్ లో తెలిపారు. గతంలో కొన్ని కారణాల వల్ల రామాయంపేట పీఏసీ ఎస్ పాలకవర్గం పదవీకాలం పొడిగింపును ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో చైర్మన్ బాదే చంద్రంతో పాటు, పాలకవర్గ డైరెక్టర్లు బక్కన్న గారి సులోచన, సుధాకర్ రెడ్డి, రమావత్ లక్ష్మి, లక్ష్మారెడ్డి, భాగ్యలక్ష్మిలు ఈ విషయమై న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. పీఏసీఎస్ పాలకవర్గ కాలపరిమితిని పొడిగించాలని కోర్టు ఆదేశాలు జారీ చేయడంతో, ఆ ఆదేశాల మేరకు పాలకవ ర్గం కాలపరిమితిని పొడిగిస్తూ జిల్లా సహకార శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. జిల్లా సహకార శాఖ ఆదేశాల అనంతరం, బుధవారం చైర్మన్ బాదే చంద్రం, డైరెక్టర్లు తిరిగి బాధ్యతలు స్వీకరిం చారు. అయితే, కోర్టుకు వెళ్ళని ఇద్దరు డైరెక్టర్ల కాలపరిమితిని మాత్రం జిల్లా సహకార శాఖ పొడిగించకపోవడం గమనార్హం.

# పొగమంచు ప్రమాదాలపై ఎస్ఐ సృజన సలహాలు

**నార్సింగి, నవంబర్ 19 (ప్రజా స్వరం) :**

పొగమంచు పేరుకు పోవడంతో రహదారి పై ముందు ఉన్న వాహనాలు కనిపించక ప్రమా దాలు సంభవించే ప్రమాదం ఉందని ఎస్ఐ బీమరి సృజన అన్నారు. శీతాకాలం లో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎస్ఐ సృజన పలు సూచనలు చేశారు. శీతాకాలంలో ఉదయం, రాత్రి పొగ మంచు తీవ్రత ఎక్కువగా ఉంటుందని దనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ గా ఉన్నాయని అని, వీలైనంత వరకు ఆ సమయా లలో ప్రయాణం మానుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ప్రయాణించాల్సి వస్తే ముందుగానే ప్రయాణం ప్రారంభించి తొందరపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ద్వి చక్ర వాహన దారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, హెల్మెట్ కు ఉండే అద్దం స్పష్టంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సాధారణ రోజులలో వాహనాలకు మధ్య ఉంచే దూరం కన్నా ఎక్కువ దూరం ఉంచాలని, వాహనాన్ని తక్కువ వేగంతో నడపాలని, సడన్ బ్రేక్ వేయ కూడదని రోడ్డు తడిగా ఉంటే వాహనం జారి పడే అవకాశం ఉందని అన్నారు. చలికి చేతులు చల్లబడితే వాహన నియంత్రణ తగ్గే అవకాశం ఉన్నందువల్ల చేతులకు గ్లవ్స్ ధరించాలని, రి ఫ్లెక్టివ్ జాకెట్లు, స్టిక్కర్లు వాడాలని చెప్పారు. హై బీమ్ లైట్లు కాకుండా లో బీమ్ లైట్లను వాడాలని, మలుపుల వద్ద ఇండికేటర్లు తప్పనిసరిగా వాడాలని అన్నారు. కార్లు ఇతర వాహనాలు నడిపే వాహనదారులు ఫాగ్ ల్యాంప్స్ లేదాలో బీమ్ లైట్లు మాత్రమే వాడాలని, హజార్డ్ లైట్లు రోడ్డు పై స్పష్టత లేనప్పుడే వాడాలని అన్నారు. మామూలు కంటే వాహన వేగాన్ని తక్కువగా ఉంచాలని, పొగ మంచుతో స్పష్టత లేని చోట, మలుపుల వద్ద ఓవర్టేక్ చేయకూడదని అన్నారు. మంచు వల్ల వాహనాల అద్దాల పై తేమ వచ్చి రోడ్డు సరిగా కనబడకుండా ఉండే అవకాశం ఉందని, డిఫోగర్ ఉపయోగించాలని, లేదా వాహన కిటికీ అద్దాలను కాస్త తెరిచి ఉంచు కోవాలని సూచించారు. రహదారులపై ఉండే లైన్ మార్కింగ్, రోడ్ రిఫ్లెక్టర్లను గమనిస్తూ లైన్ డ్రైవింగ్ చేయాలని అన్నారు. అన్నిటికంటే ముందు వాహనాన్ని తీసే ముందు వాహన లైట్లు, అద్దాలు, లైట్ల శుభ్రత, వైపర్ లు, బ్రేకులు ఇతర త్రా వాటిని పరిశీలించి అన్ని సరిగ్గా ఉంటేనే ఆ వాహనం పై ప్రయాణించాలని అన్నారు. రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలని, రోడ్డు పై ఉండే సూచనలు, ట్రాఫిక్ నియమ నిబం

ధనలు అందరూ విధిగా పాటించాలని, గమ్యాని కి సురక్షితంగా చేరుకోవాలని అన్నారు. ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యమని, ఎక్కడైనా ప్రమాదా లు జరిగితే మనకెందుకులే అని ఊరుకోకుండా వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్ కు లేదా 100 నెంబర్ పై సమాచారం అందించాలని, మీ ఒక్క ఫోన్ కాల్ తో సరైన సమయం లో సహాయం అందిస్తే ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడగ లమని ఎస్ఐ బీమరి సృజన అన్నారు.



## శేరిపల్లిలో ఇందిరా గాంధీ
# జయంతి వేడుకలు

**నార్సింగి, నవంబర్ 19 (ప్రజా స్వరం) :**


నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో భారత మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇందిరా గాంధీ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లా డుతూ ఇందిరా గాంధీ జీవితం ఎంతోమంది రాజకీయ నాయకులకు,మహిళా లోకానికి ఆదర్శం అని అన్నారు.భారత దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ ఉక్కు మహిళ,దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు ఇందిరాగాంధీ అని అన్నారు.దేశంలో పేదరికం అంతమొందిం చేందుకు అనేక సంక్షేమ పథకాలను తెచ్చిన గొప్ప నాయకురాలనీ అని పేర్కొన్నారు.వారి కుటుంబం దేశ సేవలో అంకితభావంతో పని చేశారని ఆయన చెప్పుకొచ్చారు.ఈ కార్యక్ర మంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు జంగర్ల గో వర్ధన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీరామ్ భారత్, మాజీ ఉప సర్పంచ్ చెప్యాల బాలాజీ, లక్ష్మీ నర్సింలు, తాళ్ల చిన్నకృష్ణ గౌడ్, జయరాం గౌడ్, కందరి చిన్నబాబు, వెంకటేశం, అశోక్, యూత్ నాయకులు బాలకృష్ణ గౌడ్, చెప్యాల విజయకుమార్, నర్సింలు, శంకర్ తదితరాలు పాల్గొన్నారు.

# యాంటీ బయోటిక్స్ మందుల వాడకంతో సమస్యలు

**మేడ్చల్,(ప్రజాస్వరం):**



ఏటా నిర్వహించే వరల్డ్ యాంటీ మైక్రోబయల్ అవేర్ నెస్ వీక్ (ప్రపంచ సూక్ష్మజీవుల నిరోధక అవగాహన వారం) సందర్భంగా ప్రపంచ వ్యా ప్తంగా నానాటికీ పెరుగుతున్న సూక్ష్మజీవుల నిరోధకత (యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్) పై మేడ్చల్ జిల్లా ఘనపూర్ లోని మెడిసిటి ఇన్స్టి ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారు నిర్వహిం చిన ప్రత్యేక అవగాహన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గత వారం రోజులుగా హా స్పిటల్ కు వచ్చే రోగులకు పోస్టర్లు, కరపత్రాలను పంపిణీద్వారా ఇష్టానుసారం యాంటీ బయోటి క్స్ మందులను వాడడం వలన కలిగే ప్రమాదం పై అవగాహన కలిపించడం కాకుండా వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా బుధవారం హాస్పిటల్ ఆవరణలో ఉన్న ఆడిటో రియంలో హాస్పిటల్ వైద్యులు, మెడికల్ కాలేజీ విద్యార్థి విద్యార్థిణులకు ప్రొఫెషనల్ డెవల్ప్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రోబ యాలజీ, ప్రభుత్వ వైద్య కళాశాల విభాగాధిపతి డా. జ్యోతిలక్ష్మి పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన వైద్యులు, వైద్య విద్యార్థులు, మిమ్స్ వైద్య కళాశాలకు చెందిన పీజీ విద్యార్థులు, మెడిసన్ చదువుతున్న విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జనగాం ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రొఫెసర్ డా. జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ ఇష్టాను సారం యాంటీబయోటిక్స్ వాడకం వలన కలు గుతున్న దుష్పలితాలను తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. 2022 వ సంవత్సరంలో విడుదల చేసిన గణాంకాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా యాంటీ మైక్రోబయల్ రెసిస్టన్స్ కారణంగా 4.95 మిలియన్ మరణాలు సంభవించాయని వెల్లడించారు. 2050 నాటికి ఈ మరణాల సంఖ్య 10 మిలియన్లకు చేరవచ్చనేది నిపుణుల అంచనా ఆమె పేర్కొన్నారు. ఇందులో ప్రత్యేకం గా ఒక్క భారత దేశంలోనే 58 వేల నియోనా టల్ అనగా అపుడే పుట్టిన చిన్నారులలో ఏర్పడే ఇన్ఫెక్షన్ కారణంగా 58 వేలకు పైగా మరణాలు సంభవిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ గణాంకాలు యాంటీబయోటిక్స్ వాడకంలో జరుగుతున్న దు ర్వినియోగాన్ని తెలియజెపుతున్నాయని ఇప్పటికై ఇష్టానుసారం ప్రతి చిన్న ఆరోగ్య సమస్యకు అవ సరమున్నా లేకుండా యాంటీ బయాటిక్స్ వాడ డాన్ని నిరోధించాలని ఈ దిశగా వైద్యులు దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా మిమ్స్ కు చెందిన పలు వైద్య విభాగాల అధిపతులతో కూడిన టీంల మధ్య ఈ విషయంపై ప్రత్యేక చర్చా కార్య క్రమం జరిగింది. వాద ప్రతివాదనలతో సాగిన ఈ చర్చా కార్యక్రమంలో హాస్పిటల్ ఆదారిత ఇన్ఫెక్షన్లు కూడా యాంటీబయోటిక్ రెసిస్టెన్స్ కు ప్రధానంగా కారణమవుతున్నాయనే విషయం పట్ల నిపుణులు ఆందోళన కలిగిస్తోందని వివ రించారు. చిన్న పాటి జ్వరం, జలుబుకు కూడా యాంటీబయాటిక్స్ వాడడం సర్వసాధారణమై పోయిందని విచ్చలివిడిగా మందుల షాపులు ప్రి స్క్రిప్షన్ లేకుండా యాంటీ బయాటిక్స్ ఇవ్వడం తీవ్ర ప్రమాదానికి కారణమవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సరైన డయోగ్నిసిస్ లేకుండా ఇష్టానుసారం యాంటీబయాటిక్స్ ను రోగులకు సూచించడాన్ని వైద్యులు మాను కోవాలని సూచించారు. లేకుంటే రాబోయే రోజులలో సూపర్ బగ్ అనే పేరుతో ఏర్పడే ఇన్ఫె క్షన్లను తగ్గించే శక్తి ఏ మందులకు ఉండదని అది అత్యంత ప్రమాదకారి స్థితికి దారి తీస్తుం దని అందుకే ఈ విషయంపై ప్రజలు, వైద్యులు, వైద్య వైద్యేతర సిబ్బంది అవగాహనతో జాగ్రత్తతో వ్యవహరించాలని వారు సలహా ఇచ్చారు. ఈ కా ర్యక్రమాలలో డా. దేవేంద్ర సింగ్ నేగి, ఎం ఐ ఎం ఎస్ ప్రిన్సిపాల్, డా. శైలేంద్ర, వైస్ ప్రిన్సిపాల్, ఎం ఐ ఎం ఎస్ ; డా. రాజీవ్ కుమార్ సురేఖ, డా. యస్ కిరణ్మయి, డా. సి మల్లికార్జున రెడ్డి, డా. డి శైలేంద్ర, డిపార్మెంట్ ఆఫ్ మైక్రోబయాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్లు డా. కె రాజశేఖర్, . టి ఆశితా సింగ్, డా. అబ్దుల్ రెహమన్ లతో పాటూ పలు వైద్య విభాగాలకు చెందిన వైద్యులు, వైద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నస్కల్‌లో అభివృద్ధి
# పనులకు శ్రీకారం



**నిజాంపేట, (ప్రజాస్వరం) :**

నస్కల్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు అభి వృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో గల ఎస్సీ కాలనీ నుండి సిసి రోడ్డు, మురికి కాలువ నిర్మాణానికి సి ఆర్ ఆర్ కింద 15 లక్షల రూపాయల నిధులు సాంక్షన్ అయ్యాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి సహకరిస్తు న్న మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాము లు, లింగం గౌడ్, మద్దికుంట శీను, లింగం దేశెట్టి, లక్ష్మగౌడ్ తదితరులు ఉన్నారు.

# సన్నాళ్లకు బోనస్ జాడేది

- బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు నర్ర రాజేందర్

**దౌల్తాబాద్, నవంబర్ 19 (ప్రజా స్వరం) :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన సన్న వడ్లకు రూ.500 బోనస్ పథకం సరిగా అమలు కావడం లేదని బిఆర్ఎస్ మండల యువజన విభాగ అధ్యక్షుడు నర్ర రాజేందర్ అన్నారు. గత రెండు సీజన్లుగా సన్న వడ్లు పండిస్తున్న రైతులకు ప్రభుత్వం బోనస్ మంజూరు చేయకపోవడం రైతులను తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చి కూడా రెండు సీజన్లుగా సన్న వడ్ల రైతులను నిరాశపరుస్తోందని ఈసారి వడ్లు కొనుగోలు ప్రారంభమైనా గత సీజన్ల బోనస్ ఇంకా పెండింగ్‌లోనే ఉందన్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న 500 బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. పంటల ఖర్చులు పెరిగిపోయిన ఈ పరిస్థితుల్లో బోనస్ రాక ఆలస్యం రైతులపై మరింత భారాన్ని మోపుతుందని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజలు సురక్షితం

- ఎమ్మెల్యే కోటా ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు జరిగాయి
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు దార సత్యనారాయణ

**దౌల్తాబాద్, నవంబర్ 19 (ప్రజా స్వరం) :**



కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని పథకాలు ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా ప్రతీ అర్హుడికి అందుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాస రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కర్నాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దారా సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొద్ది గ్రామాలకే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించారని, కేటాయించిన చాలా ఇండ్లు నేటికీ పూర్తి కాలేదన్నారు. ఇళ్ల నిర్మాణంలో పారదర్శకత లేకపోవడంతో అనేక మంది పేదలు నష్టపోయారన్నారు. అలాగే ఎమ్మెల్యే కోటాలో కేటాయించే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు ప్రాధాన్యం ఇచ్చి నిజమైన అర్హులను పక్కన పెట్టారని విమర్శించారు. ఇకనైనా ఎమ్మెల్యే కోటా ఇళ్ల కేటాయింపులో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు చేరేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# భారత వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి



- జిల్లెల్ల ఫణిందర్ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**దుబ్బాక, నవంబర్ 19 (ప్రజాస్వరం) :**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ దుబ్బాక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఝాన్సీ లక్ష్మి భాయ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లెల్ల ఫణిందర్ గారు మాట్లాడుతూ, 197th ఝాన్సీ రాణి లక్ష్మి భాయ్ జయంతి సందర్భంగా ఝాన్సీ రాణి లక్ష్మి భాయ్ యొక్క గొప్ప తనం గురించి చెప్పడం జరిగింది .అతి చిన్న వయసులో వివాహం చేసుకుని అటు కుటుంబానీ చూసుకుంటూ ఆటు సమాజంలో బ్రిటిష్ పరిపాలనలో ప్రజలకు జరుగుతునటు వంటి అరాచకాలను ఏదురు నిలిచి పోరాడింది. భారత దేశానికి రాణి లాగా నిలిచింది. ఈరోజు సమాజంలో ఎన్నో రంగాలలో మహిళలు దూసుకోవెళ్తున్నారు కావున అమ్మాయి అబ్బాయి అనే తేడా లేకుండా అన్ని రంగాలలో ముందు ఉండి నడిపించాలి . స్త్రీ అంటేనే ఓపికకి మారుపేరు అలాంటి స్త్రీ అనుకుంటే ఏదైనా సాధించవచ్చు అని చెప్పడం జరిగింది. ధైర్య సాహసాలతో అమ్మాయిలు ఎలాంటి పనిని అయిన సాధించవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి జెస్వంత్, అఖిలేష్, కృష్ణవర్ధన్, శేఖర్, వివేక్, బన్నీ పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి



- హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై కృషిచేసిన వీరవనిత
- ఇందిరాగాంధీ ఆశయ సాధనకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్
- జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్

**దుబ్బాక , నవంబర్ 19 (ప్రజాస్వరం) :**

సిద్దిపేట్ జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, భారతరత్న, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ గారి 108వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ భారత దేశ తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గారు దేశంలో హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై కృషి చేసిన దీర వనితని కొనియాడారు. ఇందిరా గాంధీ గారు ఉక్కు మహిళగా పేరు పొందారాని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఆశయాలను కొనసాగిస్తూ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం లక్ష్యంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు గుండా శంకర్, పోతారం అనసూయ ప్రతాప్, మండల ప్రధాన కార్యదర్శి కోణపురం బాలు యాదవ్, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, ఆత్మ కమిటీ డైరెక్టర్లు గాజుల రమేష్, కర్ణంపల్లి రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, భూంపల్లి భీం రావు, మారి దుబ్బరాజం, చిట్టాపురం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన నేతలు

**దుబ్బాక, నవంబర్ 19 (ప్రజాస్వరం) :**

దుబ్బాక మున్సిపాలిటీలోని చెల్లాపూర్ వార్డ్ కు చెందిన బాధిత కుటుంబానికి మంజూరు అయినా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు చెల్లాపూర్ తాజా మాజీ కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి సూచన మేరకు నేడు దాసరి మంజుల రాములు యాదవ్ కి మంజూరైనా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని బిఆర్ఏస్ నాయకులు గౌనెపల్లి సంజీవరెడ్డి అదజేశారు.వాటితో పటు బి.ఆర్. ఎస్ పార్టీ రెండవ వార్డ్ అధ్యక్షులు దుబ్బాక రవి,ఉప అధ్యక్షులు సాల్కం బాలకిషన్, డా.నాగభూషణం,దవ రవి,బయ్యా రాజు,సాల్కం ప్రశాంత్ మరియు తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి

**దుబ్బాక, నవంబర్ 19 (ప్రజాస్వరం) :**

జిల్లా కేందమైన సిద్దిపేటలోని కళా విపంచి నిలయంలో యువజన సర్వీసులు, క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలలో భాగంగా దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న క్రాంతి కుమార్ చిత్రలేఖనం విభాగంలో ప్రథమ స్థానం పొంది రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. సైన్స్ ప్రదర్శన విభాగంలో పాఠశాలకు చెందిన ఎండీ అజీజ్ సృజనాత్మక ఆవిష్కరణను ప్రదర్శించి ద్వితీయ బహుమతి గెలుపొందాడు. ఈ సందర్భంగా సిద్దిపేట కమిషనర్ విజయ్ కుమార్ ప్రాజెక్ట్ ను సందర్శించి అభినందనలు తెలిపారు యువ ఉత్సవ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులను గైడ్ టీచర్ రాదారి నాగరాజును ఉపాధ్యాయ బృందం ప్రిన్సిపల్ సామలేటి బుచ్చిబాబు, ఎం ఈ ఒ జోగు ప్రభుదాస్ అభినందించారు.




# మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి



**దౌల్తాబాద్, నవంబర్ 19 (ప్రజాస్వరం) :**

మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న విద్యా కార్యక్రమాలు, వసతుల పరంగా అమలవుతున్న స్కూల్ 5.0 చర్యల ప్రగతిని రాష్ట్ర పరిశీలకులు, పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తిర్మలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దౌల్తాబాద్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. జాయింట్ డైరెక్టర్ పాఠశాల చేరుకున్న వెంటనే పరిసరాల పరిశుభ్రత, భవనాల పరిస్థితులు, తరగతి గదుల పరిశుభ్రత, బెంచీలు, బ్లాక్‌బోర్డులు, విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మలమూత్రాల గదులు, త్రాగునీటి సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా విద్యార్థుల భద్రత, పరిశుభ్రతపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పాఠశాల్లో ఏర్పాటు చేసిన విద్యార్థుల కమిటీలు, ఉపాధ్యాయుల స్క్రాప్ కమిటీల పనితీరును కూడా ఆయన సమీక్షించారు. స్కూల్ 5.0లో భాగంగా రూపొందించిన వివిధ కార్యక్రమాల అమలు స్థాయిని తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలును తనిఖీ చేస్తూ వంటశాల, ఆహార పదార్థాల శుభ్రత, విద్యార్థులకు వడ్డించే భోజన నాణ్యతపై ప్రత్యేకంగా ఆరా తీశారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల నేర్పును అంచనా వేశారు. విద్యార్థులు ధైర్యంగా, స్పష్టంగా సమాధానాలు చెప్పిన తీరు ఆయనను ఆకట్టుకుంది. ఉపాధ్యాయులకు బోధన పద్ధతుల్లో నూతన విధానాలు అమలు చేయాలని, విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచే విధంగా తరగతులను రూపకల్పన చేయాలని సూచించారు. మండలంలోని పాఠశాలలు 5.0 కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నాయని, ఇంకా పాఠశాలలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని జాయింట్ డైరెక్టర్ సూచించారు. విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, పాఠశాల వాతావరణం మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్శన కార్యక్రమంలో మండల విద్యాధికారి గజ్జల కనకరాజు, ఇన్‌చార్జి ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, వసుంధర, దౌల్తాబాద్ బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ఉపాధ్యాయులు సంజీవ గౌడ్, గోపాల్ రెడ్డి, విష్ణుకుమార్, సత్యనారాయణ, సిఆర్పి గాడి. రాజు తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిలిపి... పెన్షనర్లను బాధల్లోకి నెట్టిన ప్రభుత్వం

- **పలుస శంకర్ గౌడ్**

**వనపర్తి,నవంబర్ 19(ప్రజాస్వరం):**
పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పెన్షనరీ బెనిఫిట్స్ ఆలస్యంగా రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వనపర్తి జిల్లా పామాపూర్ జెడ్‌పి హైస్కూల్‌కు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు శేఖర్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక ఆర్థిక ఒత్తిడితో గుండెపోటుకు గురై బైపాస్ శస్త్రచికిత్స చేయించుకోవాల్సి రావడంతో కుటుంబం 9 లక్షలకి పైగా అప్పుల్లో కూరుకుపోయింది. ఉపాధ్యాయుడు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్న జిల్లా సాహితి కళావేదిక అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ బుధవారం విశ్రాంత ఉపాధ్యాయుడు శేఖర్ ను ఆయన నివాసంలో పరామర్శించి, ధైర్యంగా ఉండాలని ప్రభుత్వంతో కొట్లాడి సాధించుకుందామని ధైర్యం ఇచ్చారు. ఈ సందర్భంగా పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ—ఏప్రిల్ 2024 నుంచి ఇప్పటి వరకు రిటైర్ అయిన 9 వేల మందికి పైగా ఉద్యోగులు బెనిఫిట్స్ కోసం ఎదురు చూస్తున్నారని, ఈ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 మంది పెన్షనర్లు మృతిచెందినట్లు ఆరోపించారు. నల్లగొండకు చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు సిలువేరు సత్యనారాయణ మానసిక స్థితి కోల్పోయి ఐదు నెలలుగా కనిపించకపోవడం పరిస్థితుల తీవ్రతను చూపుతుందన్నారు. “35 ఏళ్లు సేవ చేసిన ఉద్యోగుల డబ్బులు ఇవ్వకపోవడం అన్యాయం. వెంటనే పెన్షనర్ల బకాయిలన్నీ విడుదల చేయాలి” అని శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ భాలస్వామి, సామాజిక కార్యకర్త గంధం నాగరాజు పాల్గొన్నారు.





# తల్లిదండ్రులను పట్టించుకోకపోతే వారి పిల్లలపై కఠిన చర్యలు

- **త్వరలోనే వృద్ధుల కొరకు ఓల్డ్ ఏజ్ హోం.**
- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి,నవంబరు 19 (ప్రజాస్వరం):**
జిల్లాలో ఎక్కడైనా వృద్ధ తల్లిదండ్రులను పిల్లలు నిర్లక్ష్యం చేస్తే వెంటనే ఆర్డీవో కార్యాలయానికి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14567 కు ఫిర్యాదు చేయాలంటూ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం ఐడీఓసి సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 12 నుండి వారం రోజులపాటు వయోవృద్ధుల కోసం అవగాహన కార్యక్రమాలు, ఆటల పోటీలు, చెస్, వాక్‌తాన్ తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. వయోవృద్ధుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యతగా రాజ్యాంగంలోనే స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు.

**"తల్లిదండ్రులను పట్టించుకోకపోతే చర్యలు తప్పవు" – కలెక్టర్**

సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం వృద్ధులపై అన్యాయం జరిగితే ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆర్డీవో తీర్పు నచ్చకపోతే కలెక్టర్‌కు అప్పీల్ చేసే అవకాశముందని తెలిపారు. ఇప్పటివరకు ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన 53 ఫిర్యాదులను పరిష్కరించి వృద్ధులకు నెల నెలా పరిహారం అందేలా తీర్పులు ఇచ్చినట్లు చెప్పారు. “5000 రూపాయలు ఎక్కువ” అని కొంతమంది కుమారులు అప్పీల్ చేయగా, “ఆర్డీవో 5000 అన్నాడంటే నేను 10,000 ఇవ్వమంటాను” అని కలెక్టర్ స్పష్టం చేయడం కార్యక్రమంలో చర్చనీయాంశమైంది.

23 వేలమందికి వృద్ధాప్య పెన్షన్ - ఈ నెలలో 95 మందికి కొత్తగా జిల్లాలో సుమారు 23 వేల మందికి వృద్ధాప్య పెన్షన్ అందుతోందని, ఈ నెలలోనే మరో 95 మందికి కొత్తగా పెన్షన్ మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పెన్షన్ భర్త-భార్యల్లో ఒకరికే ఇస్తారని, వారిలో ఎవరైనా మరణిస్తే వెంటనే దరఖాస్తు చేసుకుంటే మిగిలిన వారికి పెన్షన్ బదిలీ అవుతుందని చెప్పారు.

మధుమేహ రోగులకు ఉచిత రేటినోపతి పరీక్షలు జిల్లాలో మధుమేహగ్రస్త వృద్ధుల్లో రేటినోపతి వల్ల చూపు కోల్పోవడం సాధ్యమని, అందుకే ఉచితంగా రేటినోపతి స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. త్వరలో ఐడీఓసి లో ప్రత్యేక క్యాంపు నిర్వహించి మరింత విస్తృతంగా పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు.

**త్వరలోనే వృద్ధుల కోసం ‘ఓల్డ్ ఏజ్ హోం".**

వయోవృద్ధులకు పౌష్టికాహారం, వైద్య సలహాలు, సంరక్షణ అందించేలా వనపర్తి జిల్లాలో త్వరలో ఓల్డ్ ఏజ్ హోం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. 60 ఏళ్లు పూర్తయిన వారు జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో వయోవృద్ధుల గుర్తింపు కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆటల పోటీల్లో విజేతలైన వృద్ధులను ట్రోఫీలతో సన్మానించారు. సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ యాదయ్య, డీఎస్పీ బాలాజీ, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, కమిటీ సభ్యులు శంకర్ గౌడ్, నర్సింహులు గౌడ్, హమీద్, శంశోద్దిన్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చిన్నమ్మ థామస్, ఖమర్ రెహమాన్ తదితరులు పాల్గొని వృద్ధుల సమస్యలపై మాట్లాడారు.వయోవృద్ధులు హాజరయ్యారు.

# శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు ఘనంగా నిర్వహణ

- **ఈఓ శోభారాణి**

**విశాఖపట్నం,నవంబర్ 19(ప్రజాస్వరం):**
నగరంలోని వన్ టౌన్ బురుజుపేటలో కొలువై ఉన్న శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారికి శ్రీ క్రోధి నామ సంవత్సర మార్గశిర మాసోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ అండ్ దేవస్థానం కార్య నిర్వహణాధి కారిణి కె.శోభారాణి తెలిపారు. బుధవారం దేవస్థానం ఆవరణలోని అన్న ప్రసాద భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ మార్గశిర మాసోత్సవాలను నవంబర్ 21వ తేదీ శుక్రవారం నుంచి, డిసెంబర్ 19వ తేదీ శుక్రవారం వరకు సాంప్రదాయ బద్ధంగా జరుపుతా మన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ ఇప్పటికే పూర్తయ్యా యన్నారు. డిసెంబర్ 7వ తేదీ ఆదివారం సాయంత్రం ఆరున్నర గంటలకు వేద సభ అర్చక సదస్సు, డిసెంబర్ 13వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటల నుంచి రథ యాత్ర, డిసెంబర్ 18వ తేదీ గురువారం మధ్యాహ్నం 12 గంటల నుంచి మహా అన్నదానం అదే రోజు సాయంత్రం 4 గంటలకు సహస్ర ఘటాభిషేకం తదితర వైదిక కార్యక్రమాలు ఘనంగా జరుపుతా మన్నారు. ఈ కార్యక్రమాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా దానికి తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేశా మన్నారు. చలువ పందిళ్ళు వేయడంతో పాటుగా, భక్తులకు మంచి నీటి సదుపాయం కూడా కల్పిస్తున్నా మన్నారు. భక్తులు దేవస్థానం సిబ్బంది, మరియు వాలంటీర్లకు సహకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ మీడియా సమావేశంలో విశాఖ జిల్లా సమాచార శాఖాధికారి సదారావు, జిల్లా సహాయ సమాచార అధికారి నారాయణ రావు, దేవస్థానం సహాయ కార్యనిర్వహణా ధికారి రాజేంద్ర కుమార్,దేవస్థానం పురోహితులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి ఫీజుకి రూ. 5000 ఆర్థిక సాయం చేసిన వాసుపల్లి

**విశాఖపట్నం,నవంబర్ 19(ప్రజాస్వరం):**
దక్షిణ నియోజకవర్గం 30వ వార్డు ఎస్సీ మాల కులానికి చెందిన విద్యార్థి ఫీజు నిమిత్తం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ మరోసారి దాతృత్వం చాటుకున్నారు.అల్లిపురం తెలుగు లక్ష్మి మనవడు తెలుగు ఈశ్వర్ కు వాసుపల్లి సొంత నిధులతో రూ.5000లు ఆర్థిక సాయం చేశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో నగదును అందజేశారు. పేదల పెన్నిధి వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ మెరుగైన విద్య వైద్యం పేదలకు ఉచితంగా అందించినప్పుడే సమసమాజ స్థాపన అభివృద్ధి సాధ్యపడుతుందన్న అంబేద్కర్ ఆశయాలకు వైఎస్ఆర్సిపి కట్టుబడి ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో విద్యా వైద్యంలో సంచలనాత్మకమైన మార్పులు తీసుకువచ్చి పేదలకు చేరువ చేశారన్నారు. విద్యార్థులకు, యువత మేలు జరగాలన్న మళ్లీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రావాలని వాసుపల్లి గణేష్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్, జిల్లా సెక్రటరీ గనగల్ల రామరాజు,38వ వార్డ్ యూత్ ప్రెసిడెంట్ చేపల నూకరాజు,నియోజకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షుడు ఆకుల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద మహిళకు బియ్యం అందజేత

**విశాఖపట్నం,నవంబర్ 19(ప్రజాస్వరం):**
జనసేన పార్టీ కార్పొరేటర్ కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కందుల నాగరాజు వారి కార్యాలయ ప్రాంగణంలో గోపాలపట్నం ప్రాంతానికి చెందిన నిరుపేద మహిళ నూకాలమ్మకు 25 కేజీల బియ్యం బస్తాని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న నిరుపేదలను ఆదుకోవడం ద్వారా పొందే ఆనందం తద్వారా చేసే సేవ మరి ఎక్కడ లభించదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్,ఎంపీటీసీ ఆర్ అప్పారావు,కే కృష్ణ,సిపిఐ బుజ్జి , కె అప్పారావు,వి శ్రీను తదితరులు పాల్గొన్నారు .



# మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళి

**మక్తల్,నవంబర్ 19(ప్రజాస్వరం):**
మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. దేశ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు భావోద్వేగంతో స్మరించారు. గరీబి హటావో నినాదంతో పేదల సంక్షేమానికి కృషి చేసిన మహానేతృత్వం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు అరుణ్‌కుమార్,మాజీ ఎంపీటీసీలు మహంకాళి విష్ణు, తిరుమల్లేష్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రవికాంత్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ తౌఫిక్,రాకేష్ గౌడ్, జగదీష్ రెడ్డి, మహ్మద్,నరేష్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములకు కిరాణా సామగ్రి పంపిణీ

**వలిగొండ,నవంబర్ 19(ప్రజాస్వరం):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూర్ గ్రామంలో మంగళవారం రాత్రి అయ్యప్ప మాలధారులకు 20 రోజులకు సరిపడా కిరాణా సామాను అందజేశారు.ఆరూర్ హనుమాన్ గుడి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో రూ.10,270 విలువైన సామగ్రిని ఆరూర్ యాదవ సంఘం అధ్యక్షులు, తుమ్మల నరసయ్య సేవాసమితి,శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ మాజీ డైరెక్టర్ కసరబోయిన లింగయ్య యాదవ్ అందించారు. అయ్యప్ప మాల స్వాములు,పిట్టల సుధాకర్,ఉడుత రామకోటి,పిట్టల శివ,కసరబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు



# డాక్యుమెంట్ రైటర్స్ పై విమర్శలు చేయడం న్యాయవాదికి తగదు

- **న్యాయవాద వృత్తిలో ఉంటూ మీరే తప్పల తడకల డాక్యుమెంట్లు చేస్తున్నారు.**
- **దస్తావేజు లేఖరుల సంఘం ఆక్షేపణ.**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 19 (ప్రజాస్వరం):**
వనపర్తిలో దస్తావేజు డాక్యుమెంట్ రైటర్స్ కాపీ పేస్ట్ చేస్తూ లీగల్ గా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ తయారు చేయడం లేదని వనపర్తికి చెందిన ఓ ప్రముఖ న్యాయవాది తమపై విమర్శలు చేయడం సరికాదని డాక్యుమెంట్ రైటర్స్ సంఘం తీవ్రంగా ఆక్షేపించింది. తెలంగాణ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్, జిల్లా అధ్యక్షులు సంద రమేష్ ల నేతృత్వంలో బుధవారం సమావేశమై పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తిలో ఓ పేరున్న న్యాయవాది పట్ల తమకు ఎంతో గౌరవం ఉందని కానీ తాము డాక్యుమెంట్ రైటర్స్ వృత్తిని నమ్ముకుని జీవనం వెళ్ళదీస్తుంటే సదరు న్యాయవాది మాత్రం న్యాయవాద వృత్తితో పాటు డాక్యుమెంట్ రైటర్స్ గా కొనసాగుతూ తన ఇంట్లోనే అధిక డబ్బులకు డాక్యుమెంట్స్ తయారుచేసి డబ్బులు సంపాదిస్తున్నాడని ఆరోపించారు. తాము మాత్రం డాక్యుమెంట్ రైటర్స్ వృత్తిపై ఆధారపడి జీవిస్తుంటే అది జీర్ణించుకోలేని న్యాయవాది తమ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ విమర్శించడం సరికాదన్నారు.కార్యక్రమంలో కాటమోని కృష్ణ గౌడ్,ఆదిల్,శివ, జయరాములు,మన్యంకొండ, సురేష్,ఉందే కోటి మహేష్, మన్నెంకొండ సాగర్,గణేష్,మణివర్ధన్,ఎడవల్లి రమేష్,కరుణాకర్, రవి నాయక్,మహేష్ యాదవ్, శ్రీకాంత్,సిద్ధార్థ నాయక్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ

**కాప్రా,నవంబర్ 19(ప్రజాస్వరం):**
కాప్రా మున్సిపల్ పరిధిలో కార్తీక మాసం సందర్భంగా హెచ్‌బీ కాలనీ ఫేజ్-1లో చెక్కల రాజేశ్వర్, శోభారాణి దంపతుల ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు బట్టల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పారిశుధ్య కార్మికులకు బట్టలను అందజేశారు. పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమని, వారిని గౌరవించడం సమాజ ధర్మమని తెలిపారు. సేవా కార్యక్రమం నిర్వహించిన రాజేశ్వర్ దంపతులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఫేజ్-1 అధ్యక్షులు శివరాం ప్రసాద్ ప్రతాప్ రెడ్డి, ప్రసాద్,చారి,శ్రీపతి,వీరభద్రరావు,దేవేందర్, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# చొక్కయ్యగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

- **ఈనెల 21 నుండి ప్రారంభం.**
- **22 న శ్రీవారి కళ్యాణ మహోత్సవము**
- **23 న సత్యనారాయణ వ్రతం,సహస్రనామ పారాయణం**

**భీంగల్,నవంబర్ 19(ప్రజాస్వరం):**
భీంగల్ పట్టణంలోని సబ్ స్టేషన్ వెనకాల గల చొక్కయ్య గుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు నవంబర్ 21 నుండి నిర్వహించడం జరుగుతుందని దేవస్థాన కమిటీ సభ్యులు,అర్చకులు సింహాగ్రి స్వామి తెలిపారు.బుధవారం చొక్కయ్య గుట్ట పైన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవస్థాన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉత్సవాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ నెల21 న ఉదయం స్వామి ఉత్సవ మూర్తులను భీంగల్ ప్రతిష్ఠ,సర్వ దైవిక హోమము, ధ్వజారోహణం సర్వ దేవతా ఆహ్వానము,బలిహరణం తీర్థ ప్రసాద వితరణ,22న ఉదయం ప్రాభోదిక,విశ్వక్షేనవిధి, అభిషేకం,ఎదుర్కోలు,శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవము,మహాపూర్ణహుతి ఏకాంత సేవ,సాయంత్రం 6 గంటలకు సహస్ర దీపాలంకరణ,స్వామి వారికి ఉంజల సేవా,స్వామి కీర్తనలు తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమ చివరి రోజు 23న సత్యనారాయణ వ్రతం,సహస్ర నామ పారాయణం,స్వామి ఉత్సవ మూర్తులను కొండపై నుండి గ్రామాలయానికి చేర్చడంతో ఉత్సవాలు ముగుస్తాయి అని తెలిపారు.శ్రీవారి కళ్యాణము రోజున చొక్కయ్య గుట్టకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ ఉత్సవాల్లో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదం స్వీకరించాలని దేవస్థాన కమిటీ సభ్యులు,అర్చకులు కోరారు.






చిన్నారెడ్డి వేసిన పూలమాల

# ఇందిరమ్మకు అవమానం

- **తాము వేసిన పూలదండను తొలగించారని చిన్నన్న వర్గం ఆవేదన**
- **తాము వేసే సమయానికి తెగిపోయిందని చెప్పిన ఎమ్మెల్యే వర్గీయులు.**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 19(ప్రజాస్వరం):**

భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను బుధవారం వనపర్తిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఇందిరా పార్కులో గల ఆమె విగ్రహానికి మొదట రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తన అనుచర వర్గంతో కలిసి భారీ పూలదండను వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మేఘారెడ్డితో పాటు ఆయన అనుచర వర్గం ఇందిరమ్మకు పూలమాల వేసేందుకు వెళ్ళగా అప్పటికే చిన్నారెడ్డి వేసిన భారీ గజమాల ఆమె మెడలో తొలగిపోయింది. ఇది గమనించిన చిన్నారెడ్డి వర్గం వారు వెంటనే చిన్నారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే మంచివారే అయినప్పటికీ ఆయన వెంట ఉండే కొందరు వెధవలు.. వెధవ చేష్టలు చేస్తున్నారని, వారి వల్ల ఎమ్మెల్యేతో పాటు పార్టీకి కూడా నష్టం జరుగుతోందని అసహనం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. ఇదిలా ఉండగా చిన్నారెడ్డి వర్గానికి చెందిన ఓ వ్యక్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చందర్ కు ఫోన్ చేసి అడగగా తాము వెళ్లే సమయానికే దండ తెగిపడిందని సమాధానం చెప్పినట్లు ఆయన తెలిపారు. ఏది ఏమైనా ఒకే పార్టీ నాయకులు అదే పార్టీకి చెందిన జాతీయ నాయకురాలి జయంతి వేడుకల్లో భిన్న మార్గాలు ఎంచుకోవడం వనపర్తి లో చర్చనీయాంశంగా మారింది.



ఎమ్మెల్యే మేఘారెడ్డి వేస్తున్న పూలమాల







# ఘనంగా రాచాల జన్మదిన వేడుకలు

- **భారీగా హాజరైన అభిమానులు.**
- **విజయవంతమైన రక్తదాన శిబిరం.**

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 19 (ప్రజాస్వరం):**

బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని పెబ్బేరు పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో నిస్వార్థ ఆర్గనైజేషన్, రాచాల యుగంధర్ గౌడ్ బీసీ పొలిటికల్ జెఎసి సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరంలో రాచాల అభిమానులు యువకులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని 114 యూనిట్లు రక్తదానం చేశారు. జిల్లా వ్యాప్తంగా యువత మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి రాచాల యుగందర్ గౌడ్ కు శాలువాలతో సన్మానించి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా అభిమానులను ఉద్దేశించి రాచాల మాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఎసి సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని, భావితరాల భవిష్యత్ కోసం అనునిత్యం కృషి చేస్తానన్నారు. పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా రాకెట్ స్పీడుతో వాలిపోతానని, సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేయడమే తన లక్ష్యమన్నారు. అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడ నిలబడి పోరాటం చేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రజల మద్దతుతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని ఏదో ఒక నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు మరింత సేవ చేస్తా



మని స్పష్టం చేశారు. స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి తనను ఆశీర్వదించిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిస్వార్థ ఆర్గనైజేషన్ సిబ్బందిని నిర్వాహకులు సన్మానించారు. అంతకుముందు ఆయన స్వగ్రామం వడ్డెవాట గ్రామంలో తల్లి నాగేంద్రమ్మ ఆశీర్వాదం తీసుకుని అనంతరం బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిస్వార్థ ఆర్గనైజేషన్ సిబ్బందితో పాటు నిర్వాహకులు వివి గౌడ్, రాఘవేందర్,దేవర శివ,అంజన్న యాదవ్,మహేందర్ నాయుడు, ధర్మేంద్ర సాగర్,బత్తుల జితేందర్ , సూగూరు రాజశేఖర్,సితార వెంకటేశ్వర్లు,శ్రీనివాస్ గౌడ్,రంగస్వామి వివిధ పార్టీల నాయకులు,కుల సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో పారదర్శకంగా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

- **ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో విడతల వారీ పంపిణీ**
- **ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ ల వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి.**

**వనపర్తి,నవంబర్ 19 (ప్రజాస్వరం):**





స్వర్గీయ మాజీ ప్రధాని, దివంగత ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద మహిళకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. వనపర్తి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. బుధవారం ఈ కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క్, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తదితరులు జిల్లా కలెక్టర్లు, మహిళా సంఘాల సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 19న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు 'ఇందిరమ్మ చీరలు' పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇది తెలంగాణ సంప్రదాయం ప్రకారం ఆడబిడ్డలకు సారె, చీరలు ఇచ్చే విధానం కొనసాగింపుగా ప్రతి 18 ఏళ్లు పైగా ఉన్న పేద మహిళకు ఒక్కో చీరను అందజేయాలని పేర్కొన్నారు. చీరల పంపిణీ ప్రక్రియకు ప్రతీ నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించి, డిసెంబర్ 9 వరకు ప్రతీ మండల కేంద్రంలో విడతల వారీగా, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో పంపిణీ చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 8 వరకు ఇదే కార్యక్రమం కొనసాగుతుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక సబలీకరణకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, సోలార్ పవర్, పెట్రోల్ బంక్, మహిళా క్యాంటీన్లు, వడ్డీ లేని రుణాలు వంటి అనేక అవకాశాలను కల్పిస్తోందని తెలిపారు. ప్రతి మహిళ వ్యాపార అవకాశాలను పొందేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, భారతదేశ తొలి మహిళా ప్రధాని ఇంద్రా గాంధీ స్ఫూర్తి ఆధారంగా మహిళల సాధికారత కోసం నీలి రంగు చీరలను అందజేస్తున్నట్లు తెలిపారు. సెర్ప్ (Self Employment and Rural Production) ద్వారా మహిళల ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి వెల్లడించిన వివరాల ప్రకారం, వనపర్తి జిల్లాలో 86,732 మంది మహిళా సంఘ సభ్యులు ఉన్నారని, జిల్లాకు 89,516 చీరలు అందినట్లు తెలిపారు. సభ్యులలో లేని వారిని కూడా చేర్చే చర్యలు చేపట్టబడుతున్నాయి. ప్రతి మహిళకు చీరల పంపిణీ పూర్తి చేయడానికి షెడ్యూల్ సిద్ధం అవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ తరుణ్ చక్రవర్తి,డీఆర్డీఓ కార్యాలయం నుండి అడిషనల్ డీఆర్డీఓ సరోజ్, జిల్లా మహిళా సమాఖ్య చైర్మన్ స్వరూప్,మండల మహిళా సంఘాల అధ్యక్షులు,ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాప్ 33వ వార్షికోత్సవ వేడుకలు

- **అనాధాశ్రమలో కేక్ కటింగ్**
- **వృద్ధులకు అన్నదానం పెద్ద సంఖ్యలో పండ్లు పంపిణీ.**

**విశాఖపట్నం,నవంబర్ 19(ప్రజాస్వరం):**

జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) 33వ వార్షికోత్సవ వేడుకలు విశాఖలో ఘనంగా జరిగాయి. విశాఖ నగరంలోని శ్రీ స్వామి వివేకానంద అనాధ వృద్ధుల ఆశ్రమంలో వేడుకలను జాప్ విశాఖ శాఖ అధ్యక్షులు కే. ఎం. కీర్తన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనాధలు వృద్ధుల సమక్షంలో ముందుగా కేక్ కట్ చేసి అనంతరం వారికి పండ్లను పంపిణీ చేశారు. మధ్యాహ్నం ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జాప్ విశాఖ శాఖ అధ్యక్షులు కే. ఎం. కీర్తన్ మాట్లాడుతూ గడిచిన 33 ఏళ్లుగా జాప్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులకు ఎన్నో ప్రయోజనాలు చేకూర్చిందన్నారు. జర్నలిస్టుల సంక్షేమ, వారి సమస్యల పరిష్కారములో ఏనాడు రాజీ పడకుండా చిత్తశుద్ధితో పనిచేసిన యూనియన్ అని చెప్పారు. జర్నలిస్టుల హక్కులకు భంగం వాటిల్లకుండా నిరంతరం జాప్ పనిచేస్తుందన్నారు. జాప్ వ్యవస్థాపకులు ఉప్పల్ లక్ష్మణ్ నేతృత్వంలో నేటికీ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో పోరాటాలు చేస్తూనే ఉందన్నారు. తమ యూనియన్ వ్యవస్థాపకులు ఉప్పల్ లక్ష్మణ్ జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా ఆదుకోవడమే కాకుండా వారి సమస్యల పరిష్కారానికి చేసిన పోరాటాలను కీర్తన్ కొనియాడారు. జాప్ విశాఖ శాఖ ప్రధాన కార్యదర్శి జెవికె అప్పలరాజు మాట్లాడుతూ నేడు జర్నలిస్టులు ఎన్నో హక్కులు అనుభవిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో బలమైన యూనియన్ అని జాతీయ స్థాయిలో ఎన్ యు జె తో కలిసి పనిచేస్తుందని చెప్పారు. తమ యూనియన్ వ్యవస్థాపకులు లక్ష్మణ్ నేతృత్వంలో విశాఖ శాఖ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు.ఈ వేడుకల్లో జాప్ విశాఖ ఉపాధ్యక్షులు సందీప్, సెక్రటరీ పి.అర్జున్,ఇ.సి.నెంబర్ . సతీష్,సురేష్ శ్రీ స్వామి వివేకానంద అనాధ వృద్ధుల ఆశ్రమం అధ్యక్షులు ఎస్. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి:టిడబ్ల్యూజేఎఫ్

- **డిసెంబర్ 14న మేడ్చల్ టిడబ్ల్యూజేఎఫ్ మహాసభలు**

**కాప్రా,నవంబర్ 19(ప్రజాస్వరం):**



మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు వెంటనే అందించాలని టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా సమావేశం డిమాండ్ చేసింది. డిసెంబర్ 14న జిల్లా మహాసభలు నిర్వహించేందుకు ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. మేడ్చల్ జిల్లాలో జర్నలిస్టులు చైతన్యవంతంగా పనిచేస్తున్నారని రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి. రఘు అన్నారు. వ్యక్తిగత పోకడల కారణంగా కొందరు అధ్యక్షులు బహిష్కరణకు గురైనట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ పేర్కొన్నారు. సమావేశానికి మల్కాజ్‌గిరి అధ్యక్షుడు మల్లేష్ అధ్యక్షత వహించారు. గత జిల్లా కార్యకలాపాలను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి. హరిప్రసాద్ వివరించారు. జిల్లా మహాసభల ఏర్పాట్ల కోసం హరిప్రసాద్‌ను కన్వీనర్‌గా, మల్లేష్, రాజేందర్, వినోద్‌లను కో-కన్వీనర్‌లుగా నియమిస్తూ 11 మంది అడహాక్ కమిటీని ఎన్నుకున్నారు.అడహాక్ కమిటీ సభ్యులు: జి. హరిప్రసాద్,మల్లేష్,రాజేందర్, వినోద్,బి.రవి నాయక్,సింగం రాజు,నరేందర్,చైతన్య రెడ్డి, పాండు,ఎస్.పవన్ కుమార్ పాల్గొన్నారు

# ఆత్మకూర్‌లో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

**మక్తల్,నవంబర్ 19(ప్రజాస్వరం):**

పేదరిక నిర్మూలనకు కృషి చేసిన భారతరత్న, దేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతిని ఆత్మకూర్‌లో ఘనంగా నిర్వహించారు.ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నేతలు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మాట్లాడుతూ—ప్రతి పేదవాడు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే మార్గమని పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని,రైతులకు రుణమాఫీ,బోనస్,పేదలకు వివిధ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తోందని తెలిపారు కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆర్.పరమేష్,పట్టణ అధ్యక్షుడు నల్గొండ శ్రీనివాసులు,తులసిరాజు యాదవ్,మనివర్ధన్ రెడ్డి, పిన్నంచర్ల కాజన్న,అక్షర స్కూల్ నాగేష్,దామోదర్,మాజీ అధ్యక్షుడు సైకిల్ నరసింహ, బుచ్చన్న,సాయి రాఘవేంద్ర, జహంగీర్,టైగర్ షాలు,కాంగ్రెస్ నేతలు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



# వనపర్తి మున్సిపాలిటీ కోసం జీఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్...

- **15 రోజుల్లో శాఖలు సమాచారాన్ని అందించాలి.**
- **జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**

**వనపర్తి,నవంబర్ 19 (ప్రజాస్వరం):**





వనపర్తి మున్సిపాలిటీ లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తీర్చిదిద్దడానికి జీఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపొందించాల్సిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో డీటీసీపీ అదనపు సంచాలకులు, అమృత్ 2.0 నోడల్ అధికారి అశ్విని పాల్గొని, పట్టణ శాఖల అధికారులతో, లైసెన్సు టౌన్ ప్లానర్లతో పవర్ పాయింట్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ప్రస్తావనలో, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ద్వారా భవిష్యత్ 20 ఏళ్ల అభివృద్ధి అవసరాలను అంచనా వేసి, భూ వినియోగం, భవన నిర్మాణం, రవాణా, మౌలిక సదుపాయాలు తదితరాలను సమగ్రంగా ప్రణాళికాబద్ధంగా రూపొందించవచ్చని తెలిపారు. సంబంధిత శాఖలు 15 రోజుల్లోగా మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు కావలసిన సమాచారాన్ని అందించాలని స్పష్టం చేశారు. డీటీసీపీ అదనపు సంచాలకులు అశ్విని పేర్కొన్న విధంగా, 50-90 వేల జనాభా కలిగిన వనపర్తి మున్సిపాలిటీ కోసం గత ఏడాదే డ్రోన్ ఫ్లై, సోషియో-ఎకనామిక్ సర్వే ద్వారా పునర్వ్యవస్థీకరణలో అవగాహన ఏర్పరచారని, మాస్టర్ ప్లాన్ అమలు కోసం ప్రభుత్వ శాఖల సహకారం అవసరమని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు ,లైసెన్సు టౌన్ ప్లానర్లు పాల్గొన్నారు.

# జయంతికి నోచుకోని దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ విగ్రహం

- **అధికారుల నిర్లక్ష్యంతో పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్న ఇందిరా గాంధీ విగ్రహం**

**జోగులాంబ గద్వాల జిల్లా,
నవంబర్ 19(ప్రజాస్వరం):**

ధరూర్ మండలంలోని జూరాల డ్యామ్ చౌరస్తా నందు వున్నటువంటి దివంగత భారతదేశ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విగ్రహానికి జయంతి రోజున అధికారుల నిర్లక్ష్యంతో వెలవెల బోయింది.అటుగా వెళుతున్న పాదాచారులు,ప్రయానికులు విగ్రహాన్ని చూసి నోరేళ్ళబెట్టుకున్నారు.సంవత్సరాల కొలది విగ్రహం చుట్టూ పిచ్చి మొక్కలు మొలస్తూ,జయంతికి నోచుకోకపోవడంతో దేశ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పట్ల నిబద్ధత,వివేకం,అభిమానం ఇదేనా అంటూ మండిపడుతున్నారు.షోషల్ మీడియాలో మాత్రమే జయంతి రోజున శుభాకాంక్షలు తెలుపుకుంటున్నారు కానీ విగ్రహానికి పూలదండలు వేయకపోవడం బాధాకరమని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పేరుతో "ఇందిరమ్మ చీరల పథకం" అంటూ పథకాలు రూపొందిస్తున్నారు కానీ ఇందిరా గాంధీ జయంతి రోజున పూలమాలలు వేయుటకు గుర్తుకు రాదా అంటూ మరీ మండిపడుతున్నారు.ఏది ఏమైనా విగ్రహానికి పూలమాలలు వేయకపోయినా కనీసం తొలగిస్తూ విగ్రహాన్ని శుభ్రం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.





## కేర్ లో విజయవంతంగా' గుండె మార్పిడి'

**ఆరిలోవ,నవంబర్ 19(ప్రజాస్వరం):**

విశాఖపట్నం కేర్ ఆస్పత్రిలో అతి ప్రమాదకరమైన హృదరోగం తో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి విజయవంతంగా గుండె మార్పిడి చేసి రికార్డు నెలకొల్పారు. హెల్త్ సిటీ లో కేర్ ఆస్పత్రిలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కేర్ వైద్యులు వివరాలు వెల్లడించారు. 54 ఏళ్ళు వయస్సున్న వ్యాపారవేత్త హృద్రోగం సమస్యతో మూడు నెలల క్రితం కేర్ ఆస్పత్రి వైద్యులను సంప్రదించారు. కేర్ కార్డియాలజీ విభాగం వైద్యులువైద్యం అందించినా, రోగ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ఫలితం లేకపోయింది. రోగి ఆహారం తీసుకోవాలన్న, నడవాలన్నా మాట్లాడాలన్నా తీవ్రమైన ఆయాసంతో బాధపడుతూ ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. గుండె మార్పిడి ఒక్కటే రోగి కోలుకోడానికి ప్రత్యనమయం కావడంతో దాతల కోసం కేర్ వైద్యులు జీవనధాన్ ను సంప్రదించారు. శ్రీకాకుళం ఆసుపత్రిలో దాత ఉండటంతో గత నెల 26 తేదీన విశాఖ ట్రాఫిక్పో లీసుల సహకారంతో నిర్దేశించిన స్వల్ప సమయంలో శ్రీకాకుళం నుండి విశాఖపట్నం కి దాత గుండెను చేర్చారు. అనంతరం సంక్లిష్టమైన ఈ గుండు మార్పిడి ప్రక్రియ డాక్టర్ ఎల్ విజయ్ మార్గదర్శకత్వం వహించగా, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సి వి రావు నేతృత్వంలో నెఫ్రాలజిస్ట్ డాక్టర్ వేణుగోపాల్, అనాస్థిషియ విభాగాల నిపుణుల సహకారంతో విజయవంతంగా జరిపినట్టు వైద్య బృందం తెలిపారు. శస్త్ర చికిత్స జరిపిన 11 రోజుల అనంతరం రోగి పూర్తిగా కోల్కున్నాడని వైద్యులు తెలిపారు. జీవనధాన్ కోఆర్డినేటర్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ప్రాణ రక్షణ కార్యక్రమంలో కేర్ ఆస్పత్రి, పోలీస్ శాఖ చూపిన సేవాభావం అభినందనీయమన్నారు. ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ కే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అవయవ రవాణా వాహనానికి ఎటువంటి అడ్డంగా లేకుండా తగు చర్యలు తీసుకున్నామని, రోగి కోల్కోవడం ఆనందంగా ఉందన్నారు. కేర్ సి ఓ ఓ సుఖేష్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత క్లిష్టమైన శాస్త్ర చికిత్సల కోసం దూర ప్రాంతాల్లో ఉన్న మెట్రో నగరాలకు వెళ్ళవలసిన అవసరం లేదని, తమ ఆసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు,నిష్ణాతులైన వైద్యులు ఉన్నారన్నారు.ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ ఎల్ విజయ్,డాక్టర్ సి వి రావు, డాక్టర్ కిరణ్ బాబు, వేణుగోపాల్ పాల్గొని వివరాలు వెల్లడించారు.



# మా జర్నలిస్టుల ప్రాణాలు పోతున్నాయి.. కాపాడండి

- **మంత్రి శ్రీధర్ బాబు, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లకు వినతి పత్రం**
- **విన్నపించిన టీయూడబ్ల్యూజె, ఐజెయూ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి**
- **రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండీ సలీం పాషా జిల్లా జర్నలిస్టులు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19(ప్రజాస్వరం):**

రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు హెల్త్ కార్డు, అక్రిడిటేషన్ కార్డు మరియు ఇళ్ల స్థలాల మంజూరు చేయాలనీ టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది.రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా ల నెత్రుత్వంలో బుధవారం మణికొండ లో మంత్రి శ్రీధర్ బాబు, మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లకు విన్నపించారు.రంగారెడ్డి జిల్లా పరిధిలో వివిధ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నో సంవత్సరాలుగా అంకిత భావంతో పని చేస్తున్న జర్నలిస్టులు సామాజిక సమస్యలు, ప్రభుత్వ పథకాలు, ప్రజల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితులు వంటి అంశాలను ఎల్లప్పుడూ ముందుండి ప్రజలకు చేరవేస్తున్నారు. ప్రజలతో ప్రభుత్వం మధ్య వారధి పాత్రను భాద్యతగా నిర్వహిస్తున్నారు. అయితే, జిల్లా అంతట పనిచేస్తున్న అనేక మంది జర్నలిస్టులు హెల్త్ కార్డులు, ప్రభుత్వ గుర్తింపు కార్డులు ( అక్రిడేషన్ కార్డులు ) నూతనంగా రాకపోవటంతో మరియు ఇళ్ల స్థలాలు/హౌసింగ్ ప్లాట్లు వంటి మౌలిక ప్రయోజనాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి వివరించారు.జిల్లాలో ఇప్పటికే పలువురు జర్నలిస్ట్ లు సరైన వైద్య సదుపాయాలు అందకా ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్త్ కార్డులతో పాటు, భీమా సౌకర్యం కల్పించాలని కోరారు.ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు



చేరవేసే బాధ్యత వహిస్తున్న జర్నలిస్టులు కూడా సామాజిక భద్రత, వైద్య సౌకర్యాలు మరియు స్థిరమైన నివాసం వంటి మౌలిక సదుపాయాలు పొందాల్సిన అవసరం చాలాకాలంగా ఉందని ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారించాలని కోరారు. హెల్త్ కార్డ్ పని చేయక పోవడం వలన రిపోర్టర్స్ ఇబ్బంది పడుతున్నారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ వి 6 రిపోర్టర్ నర్సింగ్ రావు గుండె పోటుకు గురై స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, తక్షణం ఆదుకోవాలని కోరారు. అదేవిదంగా ఉద్యోగుల మాదిరిగా అందరికీ హెల్త్ కార్డ్ అమలు అయ్యేలా చూడాలని విన్నపించారు. ఇటీవలే షాబాద్ మండలానికి చెందిన రిపోర్టర్ రాములు గుండె పోటుతో మృతి చెందారు. వారి కుటుంబానికి ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.మంత్రిని కలిసిన వారిలో జిల్లా దాడుల నివారణ కమిటీ సభ్యులు భీమయ్య, సీనియర్ నేతలు సూర్యనారాయణ, రాజేందర్ రెడ్డి, రాజు, విష్ణు ల, రాము, శేఖర్ రెడ్డి, నరేందర్, బాలు, లక్ష్మినారాయణ, ఎం విజయ్, తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ మాని బంగారు భవిష్యత్తుకే...జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిజ్ఞ

**నాగరం,నవంబర్ 19(ప్రజాస్వరం):**

'నశా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా జెడ్పీహెచ్ఎస్ నాగరం విద్యార్థుల్లో మాదక ద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన పెంపొందిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ ప్రమాదాన్ని అరికట్టడానికి ప్రతిఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధాన అతిథులగా హాజరైన నాగరం మునిసిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలను పూర్తిగా దూరం పెట్టాలని,చిన్న వయస్సులో అలవాట్లు పెరిగితే జీవితమే దెబ్బతింటుందని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ రాకుండా సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. మేనేజర్ బి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ,సామాజిక మాధ్యమాలు, చెడు స్నేహాలు, ఆసక్తి కారణంగా చాలా మంది విద్యార్థులు మత్తు పదార్థాల బారినపడుతున్నారని, ఇలాంటి కార్యక్రమాలు వారికి దారితీసే మోసపూరిత మార్గాలను గుర్తించే సామర్థ్యాన్ని ఇస్తాయని తెలిపారు. వార్డు అధికారులు, యూఎల్బీ సిబ్బంది కూడా విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్ ఫ్రీ సొసైటీకి సహకరించే తపనను వ్యక్తం చేశారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మత్తు




పదార్థాల వల్ల కలిగే శారీరక,మానసిక,సామాజిక ప్రభావాలపై అవగాహన వీడియోలు ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులు 'డ్రగ్‌లకు నో చెప్పండి' అనే నినాదాలతో ర్యాలీ కూడా నిర్వహించారు.

## వెల్త్ కంపెనీ నుంచి మల్టీ అసెట్ ఫండ్

**విశాఖపట్నం,నవంబర్ 19(ప్రజాస్వరం):**

పాంటోమత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ గ్రూప్‌లో భాగమైన ది వెల్త్ అసెట్ మేనేజ్‌మెంట్ హోల్డింగ్స్ సంస్థ కొత్తగా 'ది వెల్త్ కంపెనీ మల్టీ అసెట్ అలొకేషన్ ఫండ్'ను ప్రారంభిస్తున్నట్టు వెల్లడించింది. పేరుకు తగ్గట్లే కమోడిటీల మేళవింపుతో మల్టీఅసెట్ ఫండ్ పెట్టుబడులను ఈక్విటీలు, డెట్, కమోడిటీల్లో క్రియాశీలకంగా కేటాయిస్తున్నట్లు ఆ సంస్థ పేర్కొంది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) నవంబర్ 19న ప్రారంభమై 2025 డిసెంబర్ 3న ముగుస్తుందని వెల్త్ కంపెనీ మ్యుచువల్ ఫండ్ సీఐఓ అపర్ణ శంకర్ తెలిపారు.
వైవిధ్యమైన పోర్ట్ఫోలియోతో మెరుగైన రాబడులు అందించేలా హైబ్రిడ్ మల్టీ అసెట్ అలొకేషన్ ఫండ్ను ది వెల్త్ కంపెనీ ఏఎంసీ ఆవిష్కరించింది. ఈ న్యూ ఫండ్ ఆఫర్ నవంబర్ 19న ప్రారంభమై డిసెంబర్ 3న ముగుస్తుంది. ఇది ప్రధానంగా ఈక్విటీ, డెట్, కమోడిటీల్లో (వెండి, పసిడి) ఇన్వెస్ట్ చేస్తుంది. ఈ ఫండ్ దీర్ఘకాలిక సంపద సృష్టి కోసం ఈక్విటీలు, స్థిరత్వం కోసం ఫిక్స్డ్ ఇన్కమ్ స్కీములు, ద్రవ్యోల్బణం, హెడ్జింగ్ డైవర్సిఫికేషన్ కోసం బంగారం, వెండి లాంటి లోహాలపై ఫోకస్ చేస్తుంది. హైబ్రిడ్ ట్యాక్సేషన్ నిబంధనల ప్రకారం పన్నుల ప్రయోజనాలు ఉంటాయి. కమోడిటీలకు 50 శాతం వరకు కేటాయించే వెసులుబాటు ఉంటుంది.దీనివల్ల వివి మార్కెట్ పరిస్థితుల్లో పెట్టుబడులను సర్దుబాటు చేస్తారు.




## పండుగ వాతావరణంలో చీరల పంపిణీ – కలెక్టర్లకు సీఎం ఆదేశాలు

**మేడ్చల్ మల్కాజిగిరి,నవంబర్ 19(ప్రజాస్వరం):**




ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన 'కోటి ఇందిరమ్మ చీరల పంపిణీ' కార్యక్రమంలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అధికార యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది. కోటి మంది మహిళలకు చీరల పంపిణీ చేయడం ద్వారా తెలంగాణ సంప్రదాయాన్ని కొనసాగించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో తెలిపారు. మేడ్చల్ జిల్లాలో కూడా ప్రతి నియోజకవర్గానికి ఓ ప్రత్యేక అధికారిని నియమించి, పండగ వాతావరణంలో పంపిణీ కార్యక్రమం జరిగేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచనలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19-డిసెంబర్ 9 మధ్య, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1-8 మధ్య చీరల పంపిణీ జరుగనుందని వెల్లడించారు. మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చేపట్టిన పథకాల వివరాలను సీఎం సమావేశంలో ప్రస్తావించారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, పాఠశాల యూనిఫాంల కుట్టుపని బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించడం, ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో 'ఇందిరా మహిళా శక్తి బజార్' ఏర్పాటును ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలుగా పేర్కొన్నారు. మహిళా ఉత్పత్తులకు జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్‌ను తీసుకురావడంతో పాటు కోటి మహిళలను కోటీశ్వరులుగా మార్చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. చీరల పంపిణీ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని అన్ని జిల్లా కలెక్టర్లకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క,పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,వాకాటి శ్రీహరి,ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, పలు జిల్లాల కలెక్టర్లు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా తరపున కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి,డీఆర్డీఓ సాంబశివరావు,జిల్లా మున్సిపల్ కమిషనర్లు,మహిళా శక్తి సంఘ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

- **జి జలంధర్ రెడ్డి**

**వలిగొండ,నవంబర్ 19(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.జలంధర్ రెడ్డి సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని కూడా పరిశీలించారు. ఇన్వర్డ్ మరియు అవుట్వర్డ్ పేషెంట్ల వారిగా రిజిస్టర్లు పరిశీలించినప్పుడు, ఇటీవల 100 మందికి పైగా రోగులు ఆసుపత్రిని సందర్శించినట్టు గుర్తించారు. అనంతరం వైద్యుడు డాక్టర్ ప్రసిధ్ మరియు స్టాఫ్ నర్స్ అరుణతో మాట్లాడిన సందర్భంగా, వాతావరణ మార్పులు మరియు పెరుగుతున్న కాలానుగుణ రోగాలపై (జలుబు, జ్వరం, గవదబిళ్ళలు మొదలైనవి) అవగాహన కల్పించారు. అవసరమైన మందుల నిల్వను సరిపడా ఉంచాలని సూచించారు. పరిశీలనలో ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉండటం, కావలిసిన మందులు స్టోర్లో అందుబాటులో ఉండటం కుక్క,కోతి వేరు ఇతర జంతువులు కరిచినా దాని విరుగుడు మందు హాస్పిటల్ లో ఉండటం గమనించారు.సిబ్బంది పని తీరు చూసి వారిని ప్రశంసహించారు.రోగులతో చేసిన సంభాషణలో పరిశుభ్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు,నిరోధం చికిత్స కంటే మెరుగైనదిఅని గుర్తు చేశారు.



## రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆశీస్సులు తీసుకున్న ఆంధ్రప్రదేశ్ నగర వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రం నూకరాజు

- **రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆశీస్సులు తీసుకున్న ఆంధ్రప్రదేశ్ నగర వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రం నూకరాజు**

**గాజువాక,నవంబర్ 19(ప్రజాస్వరం):**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ సగర వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు గౌరవ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆశీస్సులు తీసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు నూకరాజ ఈ సందర్భంగా గుర్రం నూకరాజు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో రాష్ట్ర సగర హెల్పర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించినందుకు కృతజ్ఞతుడనై తెలుగుదేశం పార్టీకి ఆంధ్రప్రదేశ్ సగరుల అభివృద్ధి కొరకు మరింత ఉత్సాహంతో పనిచేస్తానని తెలియజేసారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక నియోజవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుకి ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ కి ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ కి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఉత్తరాంధ్ర బీసీ విభాగం ఇన్చార్జి పూతి కోటేశ్వరరావు కి గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ రావు కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటు సగరసాధికారిక కన్వీనర్ రాసిన బోయిన శ్రీనివాసరావు జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దోనాద్రి అప్పలనాయుడు గారు ముల్కీ లోవ బాబు గారు గాజువాక నియోజకవర్గం మహిళా ఉపాధ్యక్షురాలు గుర్రాల రుక్మిణి గాజువాక నియోజవర్గం తెలుగు యువత కార్యదర్శి గుర్రాల తేజ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నక్క వరప్రసాద్ నక్క గోవిందు 71 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి రేజాకుల అన్నవరం రేజాకుల సత్తిబాబు పెనుగొండ ఆంజనేయులు సాదరబోయిన రాంబాబు పాల్గొనడం జరిగింది

## టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ తోనే సమస్యల పరిష్కారం

- **త్వరలోనే న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ**

**శంకర్‌పల్లి నవంబర్ 19(ప్రజాస్వరం):**

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూ జె ఎఫ్) యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రంగారెడ్డి కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ సమస్యలను పరిష్కరించాలని, తక్షణమే న్యాయం చేయాలని కోరుతూ జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యూనియన్ నాయకులు మరియు జర్నలిస్టులు తమ ప్రధాన డిమాండ్లను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. వీటిలో సంక్షేమ పథకాల అమలు వంటి కీలక అంశాలు ఉన్నాయి. నిత్యం క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టులకు తగిన భద్రత, గుర్తింపు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వినతిని స్వీకరించిన జిల్లా కలెక్టర్, సమస్యలన్నింటినీ సావధానంగా విన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వారి న్యాయమైన డిమాండ్లను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. "కొద్ది రోజుల్లోనే జర్నలిస్టులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తాం. ప్రభుత్వ పరంగా అందాల్సిన అన్ని సౌకర్యాలు అందేలా చూస్తాం," అని కలెక్టర్ స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కలెక్టర్ ఇచ్చిన హామీపై టిడబ్ల్యూజెఎఫ్ నాయకులు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీని త్వరగా నెరవేర్చాలని వారు

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999